/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
శుక్రవారం
06-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 273
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, శుక్రవారం, తిథి : సప్తమి ఉ.06.35 వరకు, నక్షత్రం: ఆరుద్ర, సా:09.31 వరకు, వర్జ్యం: ఉ.10.44-12.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.32-09.19 వరకు, రాహుకాలం: మ.01.33-03.01 వరకు



## పుతిన్ పైశాచికత్వం..

### ఉక్రెయిన్‌లో 51 మంది మృతి..

మరి కొందరు బిల్డింగ్ శిథిలాల్లో చిక్కుకుపోయారు

ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న రష్యా దాడులు

రష్యా రాకెట్లో ఉక్రెయిన్‌లో భారీ ప్రాణనష్టం

2




చంద్రబాబు కేసులో వాయిదాల పర్వం

రిమాండ్‌ను 19 వరకు పొడిగింపు

విచారణను నేటికి వాయిదా వేసిన కోర్టు

కస్టడీ పిటిషన్లపై వాడీవేడిగా వాదనలు

జైలులో ఉన్న చంద్రబాబుకు రెండో దఫా విధించిన రిమాండ్

జ్యుడిషియల్ రిమాండ్ పొడిగించాలంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు

**విజయవాడ, అక్టోబర్ 5 (మనం న్యూస్):** స్కిల్ డెవలప్‌మెంట్ అక్రమ కేసులో చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్ల విషయంలో వాయిదాల పర్వం కొనసాగుతోంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన టీడీపీ అధినేత చంద్రబాబు రిమాండ్‌ను ఏసీబీ కోర్టు పొడిగించింది. అక్టోబరు 19 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో రాజమహేంద్రవరం జైలులో ఉన్న చంద్రబాబుకు రెండో దఫా విధించిన రిమాండ్ గడువు గురువారంతో ముగిసింది. ఈనేపథ్యంలో జైలు అధికారులు చంద్రబాబును వర్చువల్‌గా జడ్జి ఎదుట హాజరుపరిచారు. మరోవైపు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగించాలంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేసింది. దీనిని ..మిగతా 2లో

### చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండించిన సీతారాం ఏచూరి



2



## అంతర్గత విషయాల్లో జోక్యం..

### కెనడా దౌత్యవేత్తల తగ్గింపుపై భారత్..

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 : ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై భారత్-కెనడాల మధ్య దౌత్యపరమైన వివాదం చెలరేగుతూనే ఉంది. ఇటీవల భారత్‌లోని కెనడా దౌత్యవేత్తలు 41 మందిని స్వదేశానికి రప్పించుకోవాలని ఆ దేశాని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అక్టోబర్ 10లోగా వారంతా వెళ్లాలని, ఆ తరువాత దేశంలో ఉంటే దౌత్యవేత్తలకు ..మిగతా 2లో



## కేంద్ర మంత్రులతో సీఎం జగన్ భేటీ

రెండురోజుల పాటు సీఎం జగన్ ఢిల్లీ పర్యటన

ఏపీలో విద్యుత్ రంగ అభివృద్ధిపై కేంద్రమంత్రి ఆర్కే సింగ్ ప్రశంసలు

నేడు అమిత్ షాతో సీఎం సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 (మనం న్యూస్):** కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు. దాదాపు గంటపాటు సమావేశం జరిగింది. తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలు, ఇతర అంశాలపై చర్చించారు. ఏపీలో విద్యుత్ రంగ అభివృద్ధిపై కేంద్రమంత్రి ప్రశంసలు కురిపించారు. విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్ చాలా బాగా పనిచేస్తుంది. ఆర్డీఎస్ఎస్ రీ వ్యాంప్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్‌పై చర్చించాం. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తోంది. ఈ పథకానికి ఏపీ అర్హత పొందింది. నిధులు అందిస్తాం అని కేంద్రమంత్రి ఆర్కే సింగ్ పేర్కొన్నారు. అంతకు ముందు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కూడా సీఎం జగన్ భేటీ అయ్యారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ బకాయిలపై చర్చించారు. పోలవరం నిధులను త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి ఉన్నారు. నేడు ఉదయం విజ్ఞాన్ భవన్లో వామపక్ష ..మిగతా 2లో




## భయంతో పని చేస్తున్నాం..

### సీజేఐకి మీడియా సంస్థల లేఖ

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 : దేశంలోని దర్యాప్తు సంస్థలు జర్నలిస్టులను విచారించేందుకు, వారి నుంచి పత్రాలు, హార్డ్‌డిస్క్, ఫోన్లు, ల్యాప్‌టాప్ వంటివి స్వాధీనం చేసుకునేందుకు ప్రత్యేక విధివిధానాలను రూపొందించాలని కోరుతూ 15 మీడియా సంస్థలు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశాయి. జర్నలిస్టులపై ప్రతీకార దాడులు జరగకుండా.. వారు నిజాలు మాట్లాడగలిగినంత కాలం దేశంలో స్వేచ్ఛ సురక్షితంగా ఉంటుందని ..మిగతా 2లో

## వైసీపీ భవిష్యత్ తేలుస్తాం

రోడ్లు వేయలేని ముఖ్యమంత్రికి ఓట్లు వేయాలా?

వారసత్వపు రాజకీయాలతో ఇబ్బందేం లేదు

అధికారంలోకి రాగానే మద్యం ధరలు తగ్గిస్తాం

జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్



**ఏలూరు, అక్టోబర్ 5 (మనం న్యూస్):** రోడ్లు వేయలేని ముఖ్యమంత్రికి ఓట్లు వేయాలా?' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. టీడీపీ, జనసేన కలిస్తే వైసీపీ ఎందుకు భయపడుతోందన్నారు. మొత్తం 175 సీట్లు వైసీపీకే వస్తున్నాయని చెబుతున్నారని, అలాంటప్పుడు ఇంత భయపడాల్సిన అవసరం ఏంటని ఆయన అన్నారు. గురువారం వారాహి యాత్రలో భాగంగా ఏలూరు జిల్లా ముదినేపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. మొత్తం సీట్లు మీకు వస్తే టీడీపీ, జనసేనకు భయపడక్కర్లేదు కదా. ఎన్డీయే కూటమిలో మేము ఉంటే ఏంటి? లేకపోతే మీకు ఏంటి? మీరు అద్భుతంగా పాలిస్తే.. వచ్చే ఎన్నికల్లో గెలవాలి. మీరు భయపడుతున్నారంటే.. మాకు బలం ..మిగతా 2లో

## అరెస్టుపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తా



బాబు అరెస్టులో కేంద్రం హస్తం ఉందో లేదో తెలియదు

అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయలేం

హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

**అమరావతి, అక్టోబర్ 5 (మనం న్యూస్):** బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితో టచ్‌లో ఉన్నామని హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ వెల్లడించారు. చంద్రబాబు అరెస్టులో కేంద్రం హస్తం ఉందో లేదో తెలియదని పేర్కొన్నారు. అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయలేమని బాలకృష్ణ తెలిపారు. చంద్రబాబు అరెస్టుపై తాను తప్పకుండా కేంద్రాన్ని కలుస్తానని చెప్పారు. సినిమా వాళ్లు స్పందించకపోయినా పట్టించుకోనని.. జూనియర్ ఎన్టీఆర్ స్పందించకపోయినా.. ఐ డోంట్ కేర్ అన్నారు. ఇక్కడ ప్రజా సంక్షేమం గాలికి వదిలి.. ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 17ఏ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేస్తారంటూ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో కేంద్రం హస్తం ఉందో లేదో తనకు అవగాహన లేదని తెలిపిన ఆయన... అనవసరంగా ఎవరిపైనా తాము నిందలు వేయమని వెల్లడించారు. కేంద్రం కల్పించుకోవాల్సిన సమయంలో... వారు మాట్లాడకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు ..మిగతా 2లో



## సిక్కింలో కుంభవృష్టి..

14 మంది మృతి..

22 మంది జవాన్లు సహా 102 మంది మిస్సింగ్

సిక్కిం నుంచి బెంగాల్‌కు 'తీస్తా' వరద..

గ్యాంగ్టక్, అక్టోబర్ 5 : కుంభవృష్టితో అతలాకుతలమైన ఈశాన్య రాష్ట్రం సిక్కిం ఇంకా వరద గుప్పిట్లోనే ఉంది. మంగళవారం అర్ధరాత్రి కురిసిన ..మిగతా 2లో

## జగన్ పాపాలతో సీమకు శాపాలు

రాయలసీమ బిడ్డనంటూ క్యాన్సర్ గడ్డలా పీడిస్తున్నాడు..

ఒక్కో కేసులో మాఫీ కోసం ప్రాజెక్టులకు ఉరి

ప్రత్యేకహోదా, పోలవరం, వివేకా హత్యకేసుల్లో మాఫీకి యత్నాలు

ఎక్స్ వేదికగా జగన్ తీరుపై మండిపడ్డ లోకేశ్

2



### 15 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

15 నుంచి 23 వరకు అంగరంగ వైభవంగా

7



## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద సీపీఎం భారీ బహిరంగ సభ

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది: లోకనాథం

**విశాఖపట్నం, అక్టోబర్ 5 (మనం న్యూస్):** విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ గురువారం కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద సీపీఎం భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభకు ముఖ్య ..మిగతా 2లో

## బాబు కేసులతో మాకేం పని

ప్రధానితో జగన్ ఎందుకు ప్రస్తావిస్తారు

రాష్ట్ర సమస్యలపైనే మా ప్రధాన దృష్టి

సిఎం జగన్ ఢిల్లీ పర్యటనపై సజ్జల

టీడీపీ పార్టీ బలహీన పడిందని పవన్ అన్నారు : సజ్జల



**అమరావతి, అక్టోబర్ 5 (మనం న్యూస్):** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకేసుల గురించి ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాల్సిన అవసరం సీఎం జగన్‌కు లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీ వెళ్లింది కేవలం ఎపికి సంబంధించిన వ్యవహారాల గురించే తప్ప రాజకీయాల గురించి కాదన్నారు. చంద్రబాబునాయుడు కేసుల గురించి సీఎం జగన్.. ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాల్సిన అవసరం ఏముంటుందని సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడు తూ... టీడీపీ బలహీన పడిందని పవన్ చేసిన కామెంట్లను టీడీపీ నేతలు ఒప్పుకున్నారా టీడీపీ పార్టీ బలహీన పడిందని పవన్ అన్నారు. టీడీపీని ..మిగతా 2లో

## తప్పు చేసిన వ్యక్తిని ఎలా సపోర్ట్ చేస్తారు?

వారాహి యాత్ర అనేది గతంలో కూడా ఉన్నదే

ఇప్పుడు కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు

కల్యాణ్ సింపతి కోసం పొత్తులు పెట్టుకున్నాడు

వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి



**అమరావతి, అక్టోబర్ 5 (మనం న్యూస్):** వారాహి యాత్రలో ఏపీ ప్రభుత్వం, అధికార పార్టీ పై విమర్శలు గుప్పిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో ..మిగతా 2లో

### మంచిమాట

విధి వేయి తలుపులు మూసి ఉంచినా ప్రయత్నం ఒక్క కిటికీనైనా తెరుస్తుంది. అందుకే ప్రయత్నం ఎన్నటికీ మానకు, అదే నిన్ను తప్పక గెలిపిస్తుంది.

శుభోదయం

# చంద్రబాబుకు మరో 14రోజుల రిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు జ్యుడిషియల్ రిమాండ్‌ను రెండు వారాల పాటు పొగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌తో పాటు సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లపై వాడీవేడిగా వాదనలు సాగాయి. సీఐడీ తరపున హాజరైన ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డితో పాటు చంద్రబాబు లాయర్ ప్రమోద్ దూబే ఘాటుగా తమ వాదనలు వినిపించారు. చంద్రబాబు కస్టడీకి తగిన కారణాలు ఉన్నాయని పొన్నవోలు వాదించగా.. రాజకీయ కారణాలతోనే మరోసారి కస్టడీ అడుతున్నారని దూబే ఆరోపించారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు పాత్రను నిర్ధారించేలా తమ వద్ద ఆధారాలు ఉన్నాయని అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఏసీబీ కోర్టుకు తెలిపారు. అలాగే చంద్రబాబు ఈ స్కాంకు కర్త, కర్మ, క్రియ అన్నారు. స్కిల్ స్కాంలో రూ.27 కోట్లు టీడీపీ ఖాతాలోకి వెళ్లాయన్నారు. ఈ సందర్భంగా ఎలక్టోరల్ బాండ్ల ద్వారా టీడీపీకి వచ్చిన ఆదాయ లెక్కల్ని ఆయన న్యాయమూర్తికి సమర్పించారు. వీటిపై టీడీపీకి చెందిన ఆడిటర్‌ని పదో తేదీన ప్రశ్నిస్తామన్నారు. గురువారం కూడా విచారణ వాయిదా పడింది. తదుపరి వాదనలను శుక్రవారం మధ్యాహ్నానికి వాయిదా వేస్తూ న్యాయమూర్తి నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు తరుపున ప్రమోద్ దూబే, సీఐడీ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వాదనల అనంతరం కోర్ట్ ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు చంద్రబాబు రిమాండ్‌ను మరో 14 రోజులపాటు న్యాయస్థానం పొడగించింది. రిమాండ్ గడువును అక్టోబర్ 19వరకు పెంచుతున్నట్టు వెల్లడించింది. ఈ మేరకు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును వర్చువల్‌గా జడ్జి ముందు హాజరుపరిచారు. దూబే, పొన్నవోలు మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదనలు జరిగాయి. చంద్రబాబు తరపున ప్రమోద్ కుమార్ దూబే వాదనలు ముగిసిన తర్వాత రిప్లై వాదన వినిపిస్తానని పొన్నవోలు అనడంతో.. మళ్లీ ఎలా చెబుతారని దూబే అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో దూబే, పొన్నవోలు మధ్య తీవ్ర స్థాయిలో వాదోపవాదనలు జరిగాయి. ఈ పరిణామంతో న్యాయమూర్తి కొద్దిసేపు విచారణ వాయిదా వేశారు. మరికొద్దిసేపటి రేపటికి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ నుంచి టీడీపీ బ్యాంకు ఖాతాలకు మళ్లిన నిధులకు సంబంధించిన స్టేట్‌మెంట్‌లను ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి కోర్టుకు సమర్పించారు. టీడీపీ బ్యాంక్ ఖాతాలకు రూ.27 కోట్లు మళ్లించారని ఆధారాలు చూపించారు. ఈమెయిల్స్ ద్వారా జరిగిన సంభాషణలను ప్రభుత్వ తరపు న్యాయవాదులు న్యాయమూర్తి ముందు ఉంచారు. సీఐడీ వద్ద ఉన్న ఫైళ్లను న్యాయమూర్తికి పొన్నవోలు సుధాకర్ రెడ్డి చూపించారు. కేబినెట్ నిర్ణయం మేరకు ఒప్పందం అమలు జరగలేదని, ఒప్పందంలో జరిగిన తప్పిదాలకు చంద్రబాబే బాధ్యుడని పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదించారు. కొన్ని బ్యాంక్ లావాదేవీలపై చంద్రబాబును ఇంకా విచారించాల్సి ఉందన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ చంద్రబాబుకు అప్లై అవుతుందన్నారు. చంద్రబాబును కస్టడీకి తీసుకుని మరిన్ని విషయాలు రాబట్టాల్సిన అవసరం ఉందని కోరారు. చంద్రబాబు రిమాండ్‌ను పొడగించాలని, 15 రోజుల పాటు రిమాండ్ పొడిగించాలంటూ మెమో దాఖలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసుతో చంద్రబాబుకు సంబంధం లేదు. రెండేళ్ల తర్వాత రాజకీయ కారణాలతో కేసులో ఇరికించారు. డిజైన్ టెక్ సంస్థతో ఇతర సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. చంద్రబాబు సీఎం హోదాలో స్కిల్ డెవలప్‌మెంట్ స్కీమ్‌కు నిధులు మాత్రమే మంజూరు చేశారు. ఆ తరువాత ఒప్పందం ప్రకారం నలభై సెంటర్లను ఏర్పాటు చేశారు. రెండు లక్షల మందికి పైగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించారు. అంతా ఓపెన్‌గా జరిగితే ఇందులో స్కామ్ ఎక్కడుంది, చంద్రబాబు పాత్ర ఏముంది. ఇది పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు. చంద్రబాబు అవినీతి చేసినట్లు ఆధారాలు కూడా చూపించలేదు. ఇప్పటికే కస్టడీలో చంద్రబాబు విచారణ అధికారులకు సహకరించారు. ఇక కస్టడీ కూడా అవసరం లేదు... అయినా విచారణ సాగదీయడానికే ఈ పిటిషన్ వేశారు. ఈ అంశాలను పరిశీలన చేసి బెయిల్ మంజూరు చేయాలని కోరుతున్నాం అని ప్రమోద్ కుమార్ దూబే వాదించారు. మూడు రోజులుగా వాదనలు సాగుతున్నాయి. ఒక బెయిల్, కస్టడీ పిటిషన్లపై ఇంత సుదర్ఘంగా వాదనలు సాగుతూండటం న్యాయవర్గాల్లోనూ ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండించిన సీతారాం ఏచూరి

విశాఖపట్నం: తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఖండించారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ విశాఖపట్నంలోని కూర్మన్నపాలెం ఆర్చ్ వద్ద సీపీఎం భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. ఈ కేసు కోర్టులో ఉంది. జనసేన అధినేత పవన్‌కల్యాణ్ వైఖరిలో స్పష్టత లేదు. బీజేపీ, టీడీపీలతో కలవాలని పవన్ అంటున్నారు. ఒకసారి ఎన్డీఏకు దూరం అంటారు. మరోసారి మోదీతో మాట్లాడాలి అంటారు. ఏపీలో 175 స్థానాలకు 175 గెలుస్తామని ఎవరైనా అంటే.. అది ఎన్నికల వ్యూహంలో భాగమే. మత సామరస్యం, రాజ్యాంగ స్ఫూర్తి పరిరక్షించాలంటే.. ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావాలి. దేశం అభివృద్ధి చెందాలంటే మోదీని అధికారానికి దూరం చేయాలి. భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటే.. మోదీ సర్కారును ఓడించాలి అని సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు.

## వైసీపీ భవిష్యత్ తేలుస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ఉందని ఒప్పుకున్నట్లే. స్థానిక కైకలూరు ఎమ్మెల్యే, ఆయన కొడుకు పోలీస్ స్టేషన్ వేదికగా పంచాయితీలు చేస్తున్నారు. కచ్చితంగా వాళ్ల కొమ్ములు విరగ్గొడతాం. మీకు ఇంకో 5 నెలల సమయమే ఉంది. వైసీపీ మద్దతుదారులు మాకు సలహాలు ఇస్తున్నారు. 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఎదుర్కొని నిలబడిన వాడిని.. ఓడిపోయినా హైదరాబాద్లోనే ఉన్నా ఎక్కడికీ పారిపోలేదు అని పవన్ కల్యాణ్ అన్నారు. టీడీపీ-జనసేన కలిసి కచ్చితంగా వైసీపీ భవిష్యత్ తేలుస్తాయని పవన్ కల్యాణ్ అన్నారు. 2014 ఎన్నికల్లో ఒక అనుభవజ్ఞుడైన నాయకుడికి అవకాశం ఇవ్వాలని పొత్తులో ఉన్నా. ఒకవేళ భాజపా, టీడీపీ అధికారంలోకి రాకుండా ఉంటే జనసేన పరిస్థితి ఏంటో ఊహించుకోండి. వైసీపీ నేతలు నాపై దాడి చేయడానికి కార్యాలయం చుట్టూ మోహరించారు. ఆ సమయంలో పారిపోకుండా ఆఫీసులోనే కూర్చున్నా. మేము గెలిచిన తర్వాత మీరు నిలబడి ఉంటారో? లేదో? చూడండి. ధైర్యం ఉంటే మేము గెలిచాక మీరు మీ కార్యాలయాల్లోనే ఉండండి. కైకలూరులో ఒక వంతెన నిర్మించలేకపోయారు. దీని కోసం ఇప్పటికే 80 శాతం నిధులు ఖర్చు చేసేశారు. వైసీపీ నేతలు అంచెలంచెలుగా ప్రజల జీవితాలను గుప్పిట్లో పెట్టుకుంటున్నారు అని పవన్ మండిపడ్డారు. వైసీపీ రహిత ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేస్తామని పవన్ కల్యాణ్ అన్నారు. జనసేన- టీడీపీ అధికారంలోకి రాగానే పెంచిన మద్యం ధరలు తగ్గిస్తాం. మద్యం మొత్తం నిషేధిస్తామని అబద్ధపు మాటలు చెప్పను. మహిళలు ముందుకొచ్చి అడిగిన చోట మద్యం నిషేధిస్తాం. సర్పంచ్లు మద్య నిషేధం కోరితే అదనపు నిధులిస్తామని ఆయన స్పష్టం చేశారు. వారసత్వపు రాజకీయాలతో తనకేం ఇబ్బంది లేదని, అదే వారసత్వంతో పంచాయితీలు పెడతామంటే ఒప్పుకోనని పవన్ కల్యాణ్ తెలిపారు. కులధ్రువీకరణ పత్రం కావాలంటే లంచం. బాధితులు పోలీస్ స్టేషన్కు వెళ్తే.. న్యాయం జరగని పరిస్థితి. పోలీసులను పని చెయ్యనివ్వడం లేదు. ఏ పోలీసులను ఇబ్బంది పెడుతున్నారో... అదే పోలీసులతో మక్కెలు విరగొట్టిస్తాం. కొల్లేరు ప్రజలకు టీడీపీ-జనసేన ప్రభుత్వంలో న్యాయం చేస్తాం. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇప్పటివరకు సర్టిఫికెట్లు ఇవ్వలేదు. భవిష్యత్తులో మన ఆస్తుల దస్తావేజులు మన దగ్గర ఉండవు. అవి జగన్ దగ్గర ఉంటాయి. మా ఆస్తి పత్రాలతో మీకేంటి సంబంధం. 10 గ్రామాలకు వైసీపీ గ్రామాలని పేర్లు పెడతారట. రాష్ట్రంలో అసలు వైసీపీ లేకుండా చేస్తాం. భవిష్యత్తులో అధికారం మారిన రోజున మిమ్మల్ని కొల్లేరు చుట్టూ తిప్పుతాం అని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్ పాపాలతో సీమకు శాపాలు

అమరావతి, అక్టోబర్ 5 (మనం న్యూస్): ముఖ్యమంత్రి జగన్ చేసిన పాపాలు రాయలసీమకు శాపాలుగా మారుతున్నాయని, సీఎం చేసిన నేరాలు, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు ఉరివేస్తున్నాయని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. అక్రమాస్తుల కేసుల మాఫీ కోసం ఏపీకి ప్రత్యేక హోదా వదులుకున్నారని ఆరోపించారు. రుషికొండ గుండు కొట్టిన కేసు తప్పించుకునేందుకు విశాఖ రైల్వేజోన్‌కు నీళ్లొదిలారన్నారు. బాబాయ్ వివేకను హత్య చేయించిన కేసులో తమ్ముడు ఎంపీ అవినాష్ రెడ్డిని రక్షించుకునేందుకు ఏకంగా జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేశారని మండిపడ్డారు. రాయలసీమ బిడ్డనంటూ క్యాన్సర్ గడ్డలా పీడిస్తున్నారని, జగన్ సర్కారు దారుణ వైఫల్యం వల్లే కృష్ణా జలాల కేటాయింపులు పునఃసమీక్ష జరుగుతోందని లోకేష్ అన్నారు. జగన్‌కు ఇచ్చిన ఒక్క చాన్స్‌తో రాష్ట్ర ప్రజలు ఏమేమి కోల్పోయారో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలు తీర్చే కృష్ణాజలాలలో న్యాయబద్ధమైన వాటా కోల్పోతే.. రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉందని నారా లోకేష్ అన్నారు. సీఎం జగన్ తీరుపట్ల మరోసారి ఆగ్రహం వ్యక్తం చేస్తూ విమర్శలు చేశారు. సీఎం జగన్ చేసిన పాపాలు రాయలసీమకు పాపాలుగా మారాయన్నారు. ఆయన నేరాలు ఏపీ ప్రయోజనాలకి ఉరి వేస్తున్నాయన్నారు. జగన్ చేసిన తప్పుల వల్ల ఒక్కో ప్రాజెక్టు చేయిదాటిపోతోందన్నారు. జగన్ చేసిన పాపాలు రాయలసీమకి శాపాలుగా మారుతున్నాయి. జగన్ చేసిన నేరాలు, ఆంధప్రదేశ్ ప్రయోజనాలకి ఉరివేస్తున్నాయి. అక్రమాస్తుల కేసుల మాఫీ కోసం ప్రత్యేకహోదా వదులుకున్నాడు. ప్రజలారా జగన్‌కి ఇచ్చిన ఒక్క ఛాన్స్‌తో ఏమేమి కోల్పోయారో గుర్తించండి. రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలు తీర్చే కృష్ణా జలాలలో న్యాయబద్ధమైన వాటా కోల్పోతే, రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఉంది అని లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వైకామ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు, నేతలంతా కూసే రోత బూతు కూతలపై ఎన్ని వేల కేసులు నమోదు చేయాలి పోలీసులు బూతు కూతలు వద్దని హితవు పలికిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తిని మాత్రం టెర్రరిస్టులా అరెస్టు చేశారు. వైకామ పార్టీకి ఓ చట్టం, విపక్షాలకి మరో చట్టమా ఇదేం అరాచక పాలన అని రెండు రోజుల క్రితం మరో ట్వీట్ చేశారు. సైకో జగన్ ఫ్యాక్షన్ పాలనలో ప్రజాస్వామ్యాన్ని పాతరేశారు. రాజ్యాంగాన్ని కాలరాశారు. సత్యాన్ని వధించారు, ధర్మాన్ని చెరపట్టారు. తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు గారిని అక్రమ అరెస్టు చేసి జైల్లో నిర్బంధించారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తోన్న అరాచకాలని నిరసిస్తూ మహాత్మా గాంధీ జయంతి రోజైన నేడు.. నిరాహార దీక్ష చేసి చంద్రబాబు గారికి సంఘీభావం తెలుపుతున్నాను. సత్యమేవ జయతే అంటూ పోస్ట్ చేశారు. విజిల్స్ వేసి సౌండ్ చేశారని 60 మంది పై కేసా పోలీస్ స్టేషన్ కు పిలిచి విచారిస్తారా వీళ్ళ తీరు చూస్తుంటే టీవీలో చంద్రబాబు గారి అరెస్ట్ వార్తలు చూసారని, పసుపు రంగు దుస్తులు కట్టుకున్నారని, సైకిల్ బ్రాండ్ అగర్ బత్తీలు వాడారని కూడా కేసు పెట్టేలా ఉన్నారు. ఒక పని చేయండి రాజద్రోహం కేసు పెట్టి...ఉరిశిక్ష వేసేయండి. జగన్ కి పిచ్చి పీక్స్ లో ఉన్నట్లు ఉంది. కేసులు పెట్టాలని ఆదేశాలు ఇచ్చినోడికి సరే...అమలు చేసినోడి బుర్రా బుద్ధీ ఏమయ్యిందని మరో పోస్టు పెట్టారు.

## బుద్దా వెంకన్నకు నోటీసులు ఇవ్వండి

- పేర్ని నాని ఫిర్యాదుపై హైకోర్టు ఆదేశాలు

అమరావతి, అక్టోబర్ 5 (మనం న్యూస్): తెలుగుదేశం ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జ్ బుద్దా వెంకన్నకు 41ఏ ప్రకారం నోటీసులు ఇచ్చి విచారించాలని ఏపీ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఇటీవల గన్నవరంలో జరిగిన సభలో ఎమ్మెల్యేలు వల్లభనేని వంశీ , కొడాలి నానిలపై బుద్దా వెంకన్న అనుచిత వ్యాఖ్యలు చేశారని వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని ఫిర్యాదు చేశారు. దీనిపై ఆత్కూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఈ కేసులో బుద్దా వెంకన్న హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో నమోదు చేసిన సెక్షన్‌లు అన్నీ ఏడు సంవత్సరాలు శిక్ష పడేవిగా ఉన్నాయని వెంకన్న తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం... బుద్దా వెంకన్నకు సీఆర్పీసీలోని 41ఏ సెక్షన్ క్రింద నోటీసులు ఇచ్చి విచారించాలని హైకోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

## 2024 తర్వాత పవన్‌తో రెండు సినిమాలు తీస్తా

- ఏపీ మంత్రి జోగి రమేష్ సంచలన వ్యాఖ్యలు

అమరావతి, అక్టోబర్ 5 (మనం న్యూస్): జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌పై సెటైర్లు వేశారు ఏపీ మంత్రి జోగి రమేష్.. తాడేపల్లిలో ఈ రోజు మీడియాతో మాట్లాడిన ఆయన.. పెడనలో పవన్ కల్యాణ్ వారాహి విజయయాత్రపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఇదే సమయంలో.. 2024 తర్వాత పవన్ కల్యాణ్‌తో రెండు సినిమాలు తీస్తానని ప్రకటించారు.. అంతే కాదు.. సినిమా పేర్లను కూడా అనౌన్స్ చేశారు. ఒకటి 'జానీ-ఖూనీ'.. మరోటి 'గబ్బర్ సింగ్ - రబ్బర్ సింగ్' అని ప్రకటించారు. ఎందుకంటే 2024 ఎన్నికల తర్వాత పవన్ కల్యాణ్ కు పనేమీ ఉండదు కదా అందుకే ఆయనతో రెండు సినిమాలో తీస్తానంటూ ఎద్దేవా చేశారు మంత్రి జోగి రమేష్. ఇక, పెడనలో అటెన్షన్ కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నం చేశారని ఆరోపించారు మంత్రి రమేష్.. సినిమా స్టైల్ లో కత్తులు, కటార్లు, రాళ్ళ తో దాడులు అని హడావిడి చేశాడు.. రెండు వేల మందితో దాడులు అన్నాడు. పవన్ సభకు రెండు వేల మంది కూడా రాలేదన్నారు.. అవనిగడ్డలో పవన్ ఫ్లాప్ షో.. పెడనలో సూపర్ డూపర్ ఫ్లాప్ షో అని వ్యాఖ్యానించారు. జనసేన-టీడీపీ కలయిక వ్యాక్సిన్ కాదు పాయిజన్ అని దుయ్యబట్టారు.. పెడన ప్రజలు శాంతి కాముకులు.. అటువంటి ప్రజల పై ఆరోపణలు చేసినందుకు పవన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.. అత్తారింటికి దారేది సినిమా పైరసీ చేశారనే పేరుతో పెడనలో 30 మందిని అరెస్టు చేసి చిత్రహింసలు చేసిన చరిత్ర పవన్ కళ్యాణ్ ది అని మండిపడ్డారు. కాగా, పవన్ కల్యాణ్ సినీ కెరీర్‌లో సూపర్ హిట్ అయిన సినిమాల్లో జానీ, గబ్బర్ సింగ్ ఉన్న విషయం విదితమే.. ఇప్పుడు ఆ సినిమాలను 'జానీ-ఖూనీ'.. 'గబ్బర్ సింగ్ -రబ్బర్ సింగ్' పేర్లతో తీస్తానంటూ ఎద్దేవా చేశారు మంత్రి జోగి రమేష్. ఇక, తనపై ఎవరైనా కామెంట్లు చేసే పవన్ కల్యాణ్.. మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యలకు ఎలా కౌంటర్ ఇస్తారు అనేది ఆసక్తికరంగా మారింది.

## పుతిన్ పైశాచికత్వం..

కీవ్, అక్టోబర్ 5 : ఉక్రెయిన్‌లో రష్యా దాడులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఏడాదిన్నరకుపైగా రష్యా సైన్యం దాడులు.. ఉక్రెయిన్‌పై కొనసాగుతున్నాయి. తాజాగా రష్యా రాకెట్లో ఉక్రెయిన్‌లో భారీ ప్రాణనష్టం చోటుచేసుకుంది. రాకెట్ దాడిలో 51 మంది మృతిచెందినట్టు సమాచారం. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్టు ఉక్రెయిన్ దేశ అధికారులు తెలిపారు. వివరాల ప్రకారం.. ఉక్రెయిన్‌పై దాడులను రష్యా కొనసాగిస్తున్నది. ఈశాన్య ఉక్రెయిన్లోని ఖార్కివ్ ప్రాంతంలో రష్యా రాకెట్ దాడులు చేసింది. గురువారం మధ్యాహ్నం కుప్యానస్క్ జిల్లాలోని హ్రోజా గ్రామంలో ఒక షాపు, కేఫ్‌పై రష్యా రాకెట్ల దాడి జరిగినట్లు ఆ ప్రాంత గవర్నర్ తెలిపారు. ఈ రాకెట్ దాడిలో సుమారు 51 మంది మరణించినట్లు చెప్పారు. బిల్డింగ్ శిథిలాల్లో కొందరు చిక్కుకున్నట్లు వెల్లడించారు. వారిని రక్షించేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నట్లు టెలిగ్రామ్ పోస్ట్లో పేర్కొన్నారు. మరోవైపు.. ఉక్రెయిన్లోని ఖేర్సన్ రీజియన్‌లోని బెరిస్లావ్ ప్రాంతంలోని ఓ ఆసుపత్రిపై రష్యా దాడులకు తెగబడింది. ఆసుపత్రి, మెడికల్ ఎమర్జెన్సీ స్టేషన్‌పై రష్యా బాంబు దాడులు ప్రయోగించింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కాగా, స్పెయిన్‌లో జరుగనున్న యూరప్ నేతల సదస్సులో పాల్గొనున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తాజా రష్యా దాడిపై స్పందించారు. గ్రోసరీ షాపుపై జరిగిన రష్యా రాకెట్ దాడిని క్రూరమైన ఉగ్రవాద దాడి అని ఆరోపించారు. ఈ సంఘటనలో 48మందికిపైగా మరణించినట్లు తెలుస్తున్నదని వెల్లడించారు. మరోవైపు 19 నెలలుగా ఉక్రెయిన్‌పై దాడులను రష్యా కొనసాగిస్తున్నది. స్వాధీనం చేసుకున్న కొన్ని ప్రాంతాలను రష్యాలో కలుపుకున్నది.

## సిక్కింలో కుంభవృష్టి..

(మొదటిపేజీ తరువాయి)

అతి భారీవర్షానికి తీస్తా నది ఉప్పొంగడంతో ఆకస్మికంగా వరద పోటెత్తింది. ఈ వరదల్లో మృతుల సంఖ్య 14కు పెరగ్గా.. మొత్తం 102 మంది గల్లంతయ్యారు. ఇందులో 22 మంది ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటి వరకు దాదాపు రెండు వేల మందిని అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అటు ఈ వరద ప్రభావం పొరుగున ఉన్న పశ్చిమ బెంగాల్‌ను తాకింది. తీస్తా నది ఉధృతికి దిగువనున్న ప్రాంతాలకు భారీగా వరద చేరింది. సరిహద్దుల్లో బెంగాల్ వైపు ప్రాంతాలను వరద ముంచెత్తింది. బెంగాల్లోని కాళింపాంగ్ జిల్లాలో గల తీస్తా బజార్లో ఇళ్లలోకి వరద చేరింది. తీర ప్రాంతాల్లోని ఇళ్లు కొట్టుకుపోయాయి. కొన్ని ఇళ్లల్లో మొదటి అంతస్తు వరకు నీరు చేరింది. వరదల ధాటికి సిక్కిం వ్యాప్తంగా 11 వంతెనలు కొట్టుకుపోయాయి. పశ్చిమబెంగాల్, సిక్కింను కలిపే 10వ నంబరు జాతీయ రహదారి దెబ్బతింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 3,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారు. వంతెనలు, రహదారులు కొట్టుకుపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. అటు వాతావరణం కూడా అనుకూలించట్లేదని అధికారులు చెబుతున్నారు.

## అంతర్గత విషయాల్లో జోక్యం..

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్న ప్రత్యేక సదుపాయాలను కట్ చేస్తామని చెప్పింది. కెనడా దౌత్యపరమైన ఉనికి భారత్‌లో ఎక్కువగా ఉందని, రెండు దేశాలు సమానత్వం సాధించడంపై చర్చిస్తున్నాయంటూ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి అన్నారు. భారత అంతర్గత విషయాల్లో కెనడా జోక్యం ఉన్నందున, వారి దౌత్యవేత్తలను తగ్గించుకోవాలని భారత్ కోరిందని ఆయన గురువారం చెప్పారు. ఖలిస్తాన్ ఉగ్రవాది, ఖలిస్తాన్ టైగర్ ఫోర్స్(కేటీఎఫ్) చీఫ్ అయిన హర్దీప్ సింగ్ నిజ్జర్ని గుర్తు తెలియని వ్యక్తులు కెనడాలోని సర్రే నగరంలో కాల్చి చంపారు. అయితే ఈ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ల ప్రమేయం ఉందని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడంతో ఇరు దేశాల మధ్య వివాదం ఒక్కసారిగా మొదలైంది. కెనడా భారత దౌత్యవేత్తను బహిష్కరించగా.. భారత్ కూడా కెనడా దౌత్యవేత్తను భారత్ వదిలి వెళ్లాల్సిందిగా ఆదేశించింది. కెనడా చేస్తున్న ఆరోపణల్ని భారత్ అసంబద్ధ, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలుగా అభివర్ణించడమే కాకుండా కెనడా ఉగ్రవాదులకు స్వర్గధామంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

## భయంతో పని చేస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

పాత్రికేయ సంస్థలు దీనిలో పేర్కొన్నాయి. కొద్దిరోజుల క్రితం న్యూస్క్లిక్ ఆన్‌లైన్ పోర్టల్లో పనిచేసే 46 మంది ఉద్యోగుల ఇళ్లలో ఢిల్లీ పోలీసులు సోదాలు చేశారు. ఈ సందర్భంగా పోర్టల్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థను అరెస్టు చేసిన అంశాన్ని లేఖలో ప్రస్తావించాయి. దేశంలోని దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ.. తమపై ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారని ఈ సందర్భంగా వివిధ మీడియా సంస్థలు ఆరోపించాయి. దేశంలో చాలా మంది పాత్రికేయులు ప్రతీకార దాడులు జరుగుతాయనే భయంతో పనిచేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలకు సంబంధించి కొంతమంది జర్నలిస్టులు రాసే వార్తలను ప్రభుత్వం అంగీకరించడంలేదు. వారిని కట్టడి చేసేందుకు సోదాల పేరిట ప్రతీకార దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తోంది. పాత్రికేయులు చట్టానికి అతీతులు కారు. అలా ఉండాలని మేము కోరుకోవడంలేదు. కానీ, పత్రికా స్వేచ్ఛను అడ్డుకుంటే సమాజంలో ప్రజాస్వామ్య పునాదులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. జర్నలిస్టులుగా ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని సీజేఐకి రాసిన లేఖలో ఆయా సంస్థలు పేర్కొన్నాయి.

## న్యాయవాదులపై ఎన్ఐఏ దాడులు

- హైకోర్టు ముందు న్యాయవాదుల నిరసన

అమరావతి, అక్టోబర్ 5 (మనం న్యూస్): న్యాయవాదులపై ఎన్ఐఏ పోలీసుల దాడులను ఖండిస్తూ హైకోర్టు వద్ద న్యాయవాదులు నిరసనకు దిగారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమైన కేసుల్లో వాదిస్తున్న న్యాయవాదుల ఇళ్లు, కార్యాలయాలపై దాడుల పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. న్యాయవాదుల హక్కులు కాలరాసే విధంగా ఉన్నాయని లాయర్లు పేర్కొన్నారు. కక్షిదారుల హక్కులను కాలరాస్తున్నారని న్యాయవాదులు ఆరోపిస్తున్నారు. తమపై దాడులను న్యాయవాదులకు పౌర హక్కుల సంఘం నాయకులు పిచ్చుక శ్రీనివాస్, సురేష్ కుమార్ వివరించారు. నిరసన కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్, టీడీపీ లీగల్ సెల్, ఏపీ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్, వైసీపీ లీగల్ సెల్, బార్ కౌన్సిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

(మొదటిపేజీ తరువాయి)

అతిథిగా సీపీఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వీ.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు లోకనాథం, సిఐటీయూయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్. నర్సింగరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు సీతారాం ఏచూరికి రెడ్ సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ వ్యవహారంలో బీజేపీ ఎంపీ జీవీఎల్ ఓ బ్రోకర్లా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటీకరణ చేయమన మని మోదీ ప్రకటించాలి. లేకపోతే బీజేపీ సంగతి తెలుస్తామని హెచ్చరించారు. ఏపీలో ఇంత ఘోరం జరుగుతుంటే... చంద్రబాబు, పవన్ మోదీకి భజన చేస్తున్నారని లోకనాథం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బాబు కేసులతో మాకేం పని

(మొదటిపేజీ తరువాయి)

పవన్ టెకోవర్ చేస్తున్నారా చెప్పాలన్నారు. టీడీపీకి పవన్ ఎన్ని సీట్లు ఇస్తారో చెప్పాలి. కోర్టు ఆదేశాలతో చంద్రబాబు జైల్లో ఉన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాల గురించి జగన్ కేంద్రంతో మాట్లాడతారు. చంద్రబాబు మాజీ పీఎస్ శ్రీనివాస్ త్వరగా తిరిగి వస్తే కేసు తెలుతుంది. చంద్రబాబు శ్రీనివాస్‌ని తిరిగి రమ్మని చెప్పాలన్నారు. చంద్రబాబు కేసులో టెక్నికల్ అంశాలపైనే మాట్లాడుతున్నారు. చిన్న పిల్లలతో సీఎం జగన్మోహన్‌రెడ్డిని, వైఎస్సార్‌ను తిట్టిస్తున్నారు. క్రిష్ణ ట్రిబ్యునల్ సమీక్ష అంశం వచ్చిందే నిన్న. టీడీపీ నేతలు దీనిపై రాజకీయ విమర్శలు చేస్తున్నారు. కృష్ణా జలాల అంశాన్ని తిరగతోడటం సరికాదు. కేంద్రనిర్ణయంపై టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, అధికారులు సమీక్ష చేస్తారని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## తప్పు చేసిన వ్యక్తిని ఎలా సపోర్ట్ చేస్తారు..!

(మొదటిపేజీ తరువాయి)

ధ్వజమెత్తారు వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి.. విశాఖకు చేరుకున్న మూడు జిల్లాల కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం పలికారు నేతలు, కార్యకర్తలు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారాహి యాత్ర అనేది గతంలో కూడా ఉన్నదే.. ఇప్పుడు కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదన్నారు. అప్పుడు పొత్తులు బైట పడలేదు.. ఇప్పుడు చంద్రబాబు అవినీతి చేసి జైలుకు వెళ్లడంతో పవన్ కల్యాణ్ సింపతికోసం పొత్తులు పెట్టుకున్నాడు అని ఆరోపించారు. తప్పుచేసిన వ్యక్తికి ఏవిధంగా సపోర్ట్ చేస్తారు.. అని ప్రశ్నించారు. న్యాయస్థానంలో కూడా బెయిల్ రాక జైలులో ఉన్న వ్యక్తికి ఏ విధంగా మద్దతు తెలుపుతారు అంటూ పవన్ ను నిలదీశారు వైవీ సుబ్బారెడ్డి. ఇక, మహిళలను కించపరిచి, జైలుకు వెళ్లి వచ్చినవారు కూడా సంబరాలు చేసుకోవడం చాలా విడ్డూరంగా ఉందంటూ మాజీ మంత్రి, టీడీపీ నేత బండారు సత్యనారాయణ మూర్తిపై సెటైర్లు వేశారు వైవీ సుబ్బారెడ్డి.. మరోవైపు.. విశాఖకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి నెల వస్తున్నారు.. పరిపాలన విషయంలో అధికారులు తగు ఏర్పాట్లు చేసిన వెంటనే పూర్తిగా ఇక్కడ నుండి పాలన కొనసాగిస్తారని వెల్లడించారు. చంద్రబాబు విషయంలో న్యాయస్థానం కూడా సరైన నిర్ణయాన్ని ప్రకటించడం వలన ప్రజలకు న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగిందన్నారు. చట్టం అందరికీ సమానమే అని, తప్పుచేసిన ఎవరైనా శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరించారు వైవీ సుబ్బారెడ్డి.

## కేంద్ర మంత్రులతో సీఎం జగన్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

తీవ్రవాదం నిర్మూలనపై జరిగే సదస్సులో సీఎం పాల్గొననున్నారు. నేడు ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షాలతో సీఎం జగన్ భేటీ అవనున్నట్లు సమాచారం. విజ్ఞాన్ భవన్‌లో హోమ్ మంత్రి అమిత్ షా నేతృత్వంలో జరుగనున్న మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. దేశంలో పది మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కేరళ, మధ్యప్రదేశ్, ఛత్తీశ్ ఘడ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, బీహార్ పాల్గొననున్నాయి. ఈ సమావేశానికి ముఖ్యమంత్రులతో పాటు ఆయా రాష్ట్రాల సీఎస్, డీజీపీలు, సంబంధిత కేంద్ర శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. అనంతరం ఢిల్లీ పర్యటన ముగించుకుని తాడేపల్లికి తిరిగి వస్తారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితుల్లో ప్రధాని మోడీ, హోమ్ మంత్రి అమిత్ షాతో జరిగే సమావేశంలో ఏ అంశాలు చర్చకు వస్తాయన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.

## ప్రతి ఇంటా ఆరోగ్యం.. అదే జగనన్న లక్ష్యం..!



రామచంద్రాపురం, అక్టోబర్ 5, మనం న్యూస్: మండలం- ఇంటి వద్దకే ఉచితంగా మందులు పంపిణీ- జగనన్న ఆరోగ్య సంరక్షణలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిప్రతి ఇంటా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అందరినీ ఆరోగ్య వంతులు చేయడమే జగనన్న లక్ష్యమని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం మండలం మిట్టకండ్రిగ గ్రా మంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మంకు హాజరయ్యారు. ముందుగా బీపీ పరీక్షలు చేసుకున్న హర్షిత్ రెడ్డి అక్కడ జరిగే రక్త పరీక్షలు, ఉచితంగా అందించే మందులు పరిశీ లన చేశారు. చంద్రగిరి నియోజక వర్గ పరిధిలో ఇప్పటికే రక్త, గుండె పరీక్షలు నిర్వహించి అందరికీ రిపోర్టులు కూడా అందజేయడం జరిగింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించినందన అందరూ ఆరోగ్య పరీక్షలు చేసుకుని సంతోషకరమైన జీవితం గడపాలన్నారు. ఆ తర్వాత అంగన్వాడీ కార్యకర్తలు తయారు చేసిన పౌష్టిక ఆహారంను రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ రాణి, ఉమ్మడి జిల్లా వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ రఘునాథరెడ్డి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు మారయ్య భాస్కర్ రెడ్డి చందిల్ కుమార్, మురళి రెడ్డి, గ్రామ, మండల స్థాయి అధికారులు, వైద్య బృందం పాల్గొన్నారు

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారికి మూడున్నర టన్నుల కూరగాయల విరాళం



కాణిపాకం, అక్టోబర్ 5, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం నిత్య అన్నదానికి 3.5 టన్నుల వివిధ రకాల కూరగాయలు వితరణ దాత శ్రీ కుమారస్వామి రెడ్డి గారు, ఇందిరా ప్రియదర్శిని మార్కెట్ తిరుపతి, ఈ కార్యక్రమంలో అన్నదానం ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ రంగస్వామి, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక స్వామి వారి సన్నిధిలో ఆర్టీసీ వైస్ చైర్మన్



కాణిపాకం, అక్టోబర్ 5, మనం న్యూస్: శ్రీ స్వామివారి దర్శించుకున్న రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయనంద రెడ్డి, కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన దేవస్థానం ఈ. వో వెంకటేశు, దేవస్థానం తాజా మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### దేవస్థానం సిబ్బందికి కూరగాయలు అందజేసిన ఆలయ ఈవో

శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలో సేవలు అందించిన అందరికీ సుమారు 550 మందికి దేవస్థాన సిబ్బందికి సుమారు 6 కేజీల చొప్పున తాజా కూరగాయలను బహుకరించిన దాతలు పలమనేరు, వడ్డిపల్లి, కేఆర్ పురం, చింతామణి, హోసూర్, పరిసర మార్కెట్ల వ్యాపారస్తులు, రవీంద్రారెడ్డి, వారి మిత్రబృందం, సిబ్బంది అందరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో వెంకటేశు, తాజా మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, దాతలు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి శతకలశ క్షీరాభిషేకం



కాణిపాకం, అక్టోబర్ 5, మనం న్యూస్: బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి కల్పవృక్ష వాహనం జరిగింది వాహన సేవ ఇందులో భాగంగా ఆలయ అలంకరణ మండపంలో ఈ ఉత్సవానికి సంబంధించిన ఉభయ దారులు స్వామివారి ఉత్సవముత్తులకు సాంప్రదాయబద్ధంగా అష్టోత్తర శతకల చేరాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా చీర కలశాలను ఉభయ దారులు పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొని ఆలయానికి తీసుకువచ్చారు ఆలయలంకార మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పై ఉభయదారులు వినాయకుని ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు క్షీరాభిషేకం పంచామృత శకం అభిషేకం నిర్వహించారు అనంతరం భక్తులకు స్వామివారి ప్రసాదం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆల ఈవో వెంకటేష్ ఏఈఓ కృష్ణారెడ్డి విద్యాసాగర్ రెడ్డి రవీంద్రబాబు మాధవరెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం ఉచితంగా అందాలి

- జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్యామలరావు
- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి
- జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరిలోకి తీసుకెలుతున్నాము : కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 5, మనం న్యూస్ : ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం ఉచితంగా అందించాలన్నదే రాష్ట్రప్రభుత్వ ముఖ్యవుద్దేశ్యమని ఆదిశగా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని సాధించాలని తిరుపతి జిల్లా స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు అన్నారు. అధికారులు, వైద్య సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులపై విస్తృత ప్రచారం కల్పించి చిన్నపాటి జ్వరం, ఇతరత్రా వున్నా వైద్యసేవలు సకాలంలో అందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి సూచించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలపై నగరంలోని ప్రజలందరి దృష్టికి తీసుకెలుతున్నామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి జిల్లాలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులను జిల్లా కలెక్టర్‌తో కలసి స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు సూచనలు చేసారు. అందులో భాగంగా తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోస్టల్ కాలనీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గురువారం పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి వివరిస్తూ గత నెల 30 నుండి ఈ నెల 4 వరకు జిల్లాలో 66 సచివాలయాల పరిధిలో ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులను నిర్వహించి 24 వేల మందికి పైగా ఓపి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో పాఠశాల పిల్లలకు, గర్భవతులకు వైద్య పరీక్షల నిర్వహణ, కంటివెలుగు కార్యక్రమం క్రింద 1240 మందికి కంటి అద్దాలు పంపిణీ, 570 మందిని ఆరోగ్యశ్రీ సేవలకు రెఫర్ కు సూచించామని వివరించారు. స్పెషల్ ఆపిసర్ శ్యామలరావు డాక్టర్లతో మాట్లాడుతూ తప్పనిసరి అందిస్తున్న సేవలను యాప్ నందు నమోదు చేయాలని, ప్రతి ఒక్కరికి మెడికల్ రికార్డు అందుబాటులో ఉంచాలన్నారు. తిరుపతి అర్బన్ పోస్టల్ కాలనిలో కొన్ని ఇళ్ళ వద్దకు వెళ్లిన స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్, కమిషనర్ హరిత వారిని పలకరించి వైద్య సిబ్బంది, వాలింటర్లు మీ వద్దకు వచ్చి వైద్య సేవల అందిస్తున్నారా అని ఆరా తీసారు. వారిచ్చిన సమాదానానికి సంతృప్తి చెంది సచివాలయంలో ఏర్పాటు చేసిన క్యాంపును పరిశీలించి పలుసూచనలు చేసారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత మాట్లాడుతూ నగరంలో ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి ప్రజలకి వివరిస్తున్నామని, వైద్యం అవసరమైన వారిని గుర్తించి వైద్య శిబిరాలకు తీసుకొచ్చి వైద్యం అందించేలా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీహరి, మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, కార్పొరేటర్ అమరనాథ్ రెడ్డి, డిఈ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

# సరైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేయండి

- కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి, అక్టోబర్ 5, మనం న్యూస్: రానున్న సాధారణ ఎన్నికలలకు తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గపు ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన విచారణలు సకాలంలో పూర్తి చేసి, 27 అక్టోబర్ 2023 తేదీన ప్రకటించనున్న ముసాయిదా ఓటర్ల జాబితా సమయానికి క్లైములు సిద్ధంగా వుంచుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ బిల్వోలకు ఆదేశాలు జారీ చేసినారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో గురువారం బిల్వోలకు నిర్వహించిన సమావేశంలో కమిషనర్ హరిత మాట్లాడుతూ డూప్లికేట్ ఓటర్లకు సంబంధించిన ఫారం ఏ విచారణలు చేయవలయునని సూచించారు. ఓటర్లను తొలగించు విషయంలో జాగ్రత్త వహించి, విచారణలు పూర్తి స్థాయిలో చేయవలయునని, మరణ ధ్రువీకరణ పత్రములు ఉన్న క్లైములను మాత్రమే జాబితానుండి తొలగించుటకు సిపార్సు చేయవలయునని, ఒకే ఇంటినందు 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉంటె వివరాలు సేకరించవలయునని, ఫారం బి నోటీసులు జారీ చేసిన వారి విషయంలో, మరొక్కసారి ఇంటింటికి వెళ్లి విచారణ చేయవలయునని, ఎటువంటి ధ్రువపత్రములు లేకుండా ఓటర్లను తొలగించరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుపతి అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమీషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, స్మార్ట్ సిటి జి.ఎం చంద్రమౌళి, నియోజక వర్గంలోని అందరు సూపెర్వైజర్లు, బీఎల్వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ..!





రామచంద్రాపురం, అక్టోబర్ 5, మనం న్యూస్: గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి- పూల వర్షం కురిపించిన మహిళలు - గుమ్మడికాయల దిష్టితో అభిమానం చాటిన గ్రామస్తులు'జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపలో వివరిస్తూ.. సమస్యలు తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ముందుకు వెళ్లారు. రామచంద్రాపురం మండలం కుప్పం బాదూరు గ్రామ పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ శివార్లలో పూల వర్షం కురిపించి స్వాగతం పలికిన మహిళలు తమ గుమ్మం ముందుకు రాగానే హారతి పట్టి స్వాగతం పలికారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన హర్షిత్ రెడ్డి ఆ తర్వాత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి అర్పించారు. ఆ తర్వాత గడప గడపకు వెళ్లి సంక్షేమ జాబితాలను అందించారు. గ్రామంలో పలు చోట్ల గుమ్మడి కాయలతో దిష్టి తీసిన గ్రామస్తులు తమ అభిమానాన్ని చాటారు. చెవిరెడ్డి చేసిన మేలును ఎన్నటికీ మరువలేమని, వచ్చే ఎన్నికల్లో ఆయన బిడ్డకు అండగా నిలబడి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని మాట ఇచ్చారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు సాంకేతిక సమస్య రాకుండా చూడాలని పలువురు మహిళలు విజ్ఞప్తి చేశారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని రాజకీయ పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్న సంక్షేమ పథకాలే ప్రభుత్వ ఏర్పాటుకు శ్రీరామ రక్షగా నిలుస్తుందని పలువురు గ్రామ పెద్దలు ఆశీర్వదించారు. రూ.5.74కోట్లతో అభివృద్ధి పనులుకుప్పం బాదూరు గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తుడా నుంచి సుమారు రూ.5.73 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేయడం జరిగిందని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గడప గడపలో వివరించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఇదే అభివృద్ధి, సంక్షేమ మరో ఐదేళ్ల పాటు అందాలంటే మరోసారి జగనన్నను సీఎం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీ రాణి, ఉమ్మడి జిల్లా సలహా కమిటీ చైర్మన్ రఘునాథరెడ్డి, బాదురు పిహెచ్సి హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, స్థానిక నాయకులు మారయ్య, భాస్కర్ రెడ్డి ,చందిల్ కుమార్, మురళి రెడ్డి, గ్రామ మండల స్థాయి, అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## వినాయక స్వామి సన్నిధిలో ఎమ్మెస్ బాబు



కాణిపాకం, అక్టోబర్ 5, మనం న్యూస్ : శ్రీ స్వామివారిని వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్పవృక్ష వాహనం సందర్భంగా స్వామి వారి అభిషేకం సేవలో పాల్గొని దర్శించుకున్న స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు, స్వామివారిని దర్శించుకున్నారు, తరువాత కలిశాల ఊరేగింపులో పాల్గొన్నారు, వీరికి దేవస్థానం ఈ.వో వెంకటేశు, తాజా మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపర్డెంట్లు, స్థానిక నాయకులు, ఆలయ ఉభయదారులు, తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



కుప్పం, అక్టోబర్ 5, మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ 7వ వార్డు వడ్డిపల్లి వాలంటీర్ గారి చిన్నమ్మ ఆరోగ్యం బాగాలేక మరణించడం జరిగింది సమాచారాన్ని తెలుసుకున్న జిల్లా ఎమ్మెల్సీ శ్రీ భరత్ వైఎస్ఆర్సిపి పార్టీ తరపున అంత్యక్రియలు గాను 10 వేల ఆర్థిక సహాయాన్ని అందించమని తెలపడంతో కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ మరియు 7వ వార్డు కౌన్సిలర్ నాగరాజు ఇద్దరు కలిసి ఆమె కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది,వీరి ఆత్మకు శాంతి చేకూరాలని మరియు వైఎస్ఆర్సిపి పార్టీ తరపున వీరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కల్పవృక్ష వాహనంపై ఊరేగిన శివుని తనయుడు





కాణిపాకం, అక్టోబర్ 5, మనం న్యూస్: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలలో గురువారం స్వామివారు కల్ప వృక్ష వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు ఈ ఉత్సవానికి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి అర్చకులు వేద పండితులు మరియు ఆలయ సిబ్బంది వారు ఉభయదారులుగా వ్యవహరించారు ఉదయం అభిషేకానికి రాగా స్వామివారి మూలవిరాట్ కో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు సమర్పించిన అనంతరం భక్తులకు దర్శనంకి అనుమతిచ్చారు రాత్రి సుద్ధి బుద్ధి సమేత వినాయక స్వామి వారికి ఉభయ దారులు ఉభయ వరస తీసుకురాగా ఆలయ ఎనిమిటి మండపంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు వేద పండితుల మంత్రాల మధ్య స్వామి వారిని కల్పవృక్ష వాహనంపై ఆశీనులు చేశారు విద్య దీపాలతో విద్యుత్ రకాల పుష్పాలతో అలంకరించిన ఘల్ప వృక్ష వాహనంపై విఘ్ననాధుడు కాణిపాక పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు మంగళ వాయిద్య మేళతాల ధ్వనుల మధ్య సిద్ది బుద్ధి సమేత వినాయక స్వామి భక్తులకు కనువిందు చేశారు వందలాది మంది దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుని తరించారు ఆలయ ఈవో వెంకటేష్ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి కృష్ణారెడ్డి రవీంద్రబాబు మాధవరెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అసెంబ్లీ అంచనాల కమిటీలో భరత్‌కు స్థానం



కుప్పం, అక్టోబర్ 5, మనం న్యూస్ : ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ అంచనాల కమిటీలో ఎమ్మెల్సీ భరత్‌కు స్థానం కల్పించారు. పాలకొండ ఎమ్మెల్యే కళావతి అధ్యక్ష తన 12 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో 9 మంది ఎమ్మెల్యేలు కాగా ముగ్గురు శాసన మండలి సభ్యులకు అవకాశం దక్కింది. జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ భరత్ కు అంచనాల కమిటీలో స్థానం దక్కడం పట్ల నియోజకవర్గ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముందస్తు ప్రణాళికలు రూపొందించి అందుకు అవసరమైన అంచనాలు రూపొందించడంలో ఎమ్మెల్సీ భరత్ పాత్ర ఉండటం గర్వించదగ్గవిజయమని ఆ పార్టీ శ్రేణులు , అభిమానులు సంతోషం వ్యక్తం చేసినారు

## వన్య ప్రాణి వారోత్సవాలు



కుప్పం, అక్టోబర్ 5, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖవన్యప్రాణి వారోత్సవాలు కుప్పం రేంజ్‌లో పర్యావరణాన్ని కాపాడుదాం జీవకోటికి ప్రాణ దాతలు అవుదాం అనే ప్రోగ్రాం పైన గురువారంచందం జడ్పీ హైస్కూల్ నందు పిల్లలకు పోటీలు పెట్టి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు అటవీ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది.

# మహిళా సాధికారత సాధించాలంటే ఆర్థిక స్వావలంబన అవసరం

- పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా
- మహిళా ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం
- నగర పాలక మేయర్ శిరీష
- బాలికల పట్ల లింగ వివక్షత చూపకూడదు
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్ పర్సన్ : హేమచంద్రా రెడ్డి







తిరుపతిటౌన్,అక్టోబర్ 5, మనం న్యూస్: మహిళా సాధికారిత సాధించాలంటే ఆర్థిక స్వాలంబన అవసరం అని రాష్ట్ర యువజన సర్వీసుల, పర్యాటక మరియు సాంస్క ృతిక శాఖ మంత్రి శ్రీమతి ఆర్కే రోజా తెలిపారు. గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని ఇందిర ప్రియదర్శిని ఆడిటోరియం నందు మహిళా సాధికారిత – స్త్రీలు ఉమెన్ కాంక్లేవ్ 2023 అనే సదస్సు కు మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ భారతి, మేయర్ శిరీష, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ హేమ చంద్రా రెడ్డి తో పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా సాధికారిత సాధించాలంటే ఆర్థిక స్వాలంబన చాలా అవసరమని తెలిపారు. ఆర్థిక స్వాలంబన సాధించాలంటే మహిళలు ఇతర రంగాలతో పాటు పారిశ్రామిక రంగాల్లో కూడా రాణించాలి అని అన్నారు. ఎవరైతే మహిళలకు పురుషులతో సమానంగా అవకాశాల్లో సగం కల్పిస్తారో అప్పుడే నిజమైన సాధికారత సాధించడం జరుగుతుందని తెలిపారు. అక్షరాలు దిద్దే స్థాయి నుంచి అంతరిక్షానికి అడుగులు వేసే స్థాయికి మహిళలు వెళ్ళగలరు అని అన్నారు. ఈరోజు మహిళలు మన దేశంలో రాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్ సభ స్పీకర్ ముఖ్యమంత్రి వంటి పదవులతో పాటు ఇతర రంగంలో కూడా తమ శక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటున్నారు అని తెలిపారు. ప్రతి పురుషుడి విజయశీ వెనుక స్త్రీ ఉంటుంది అంటారు, కానీ ప్రతి మహిళకు వెనుక మహిళ ఉంటుందని అన్నారు. దేశమంతా కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించాలనే లక్ష్యంతో 33 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ మహిళల పేదరికం నిర్మూలించడానికి, ఉపాధి కల్పించడం, వ్యాపార రంగంలో రాణించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మహిళలకు అండగా నిలుస్తున్నారు అని తెలిపారు. లింగ వివక్షత రూపుమాపాలంటే అది తల్లిదండ్రుల నుండి మొదలవ్వాలని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ. ప్రతి మహిళ నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా విజయం సాధించి ముందుకు వెళ్లాలని తెలిపారు. పేదరికం, నిరక్షరాస్యత వంటి చర్యలు మహిళా సాధికారతకు అడ్డంకులుగా ఉన్నాయి. పేదరికం నిర్మలించడం, మహిళలను ఆర్థికశీగా అభివృద్ధి చేయాలనే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. అక్షరాస్యతను పెంచడం, డ్రాప్ అవుట్ తగ్గించడం, పాఠశాలలు మరియు కళాశాలలో బాలికల, మహిళల ఎన్రోల్మెంట్ పెంచడం కోసం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఆర్థిక సాయం చేస్తోందని తెలిపారు. మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం దిశ యాప్, దిశా పోలీస్ స్టేషన్లు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ మాట్లాడుతూ. మహిళలకు సాధికారిత కల్పించడం అనేది ఒక వ్యక్తికి మాత్రమే కాదు ఇది తప్పనిసరి అవసరమని తెలిపారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించడంలో భాగంగా ఈరోజు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మహిళా సాధికారిత – స్త్రీలు అనే సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అన్ని కళాశాలలో యూనివర్సిటీల్లోనూ లింగ వివక్షతను నిర్మూలించే దిశగా అనేక చర్యలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఉన్నత విద్యలో భాగస్వామ్యాన్ని పెంచడంలో మహిళలు అద్భుతమైన పురోగతిని సా. దించినప్పటికీ ఇప్పటికీ అనేక రంగాలలో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉందని తెలిపారు. భారతదేశ నైపుణ్యాల నివేదిక ప్రకారం 2023 సంవత్సరంలో పురుషులకంటే మహిళలే ఎక్కువగా ఉపాధి పొందుతున్నారని అన్నారు. విద్యార్థులను మరింత అభివృద్ధి చెందేలా, ఉద్యోగ అవకాశాలను పొందేలా ప్రోత్సహించేందుకు ఏపీఎస్‌సిహెచ్ఈ అన్ని కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో మహిళా సాధికారత సెల్ ని తప్పనిసరి చేయాలని కూడా భావిస్తోంది అన్నారు. డ్రాప్ అవుట్ ను నిర్మూలించడం, మహిళల నమోదు శాత పెంచడంతో పాటు ఉన్నత విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని తెలిపారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ మాటాడుతూ. విశ్వవిద్యాలయం విజ్ఞాన సముపార్జన ద్వారా మహిళలకు విముక్తి మరియు నైపుణ్యం పెంపుదల ప్రమేయం అనే విజన్- మిషన్ సాధికార దిశగా పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మిషన్ ద్వారా విశ్వ విద్యాలయం మహిళా విద్యకు ప్రత్యేకమైన ప్రాధాన్యతనిస్తూ అనేక



కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయం బోధన, పరిశోధ న మరియు విస్తరణ కార్యకలాపాలతో మహిళలను శక్తివంతం చేయడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలను అందిస్తూ విద్యార్థులకు సరైన అభ్యాస వాతావరణాన్ని అందించడంలో భాగంగా అనేక మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు ప్రొఫెసర్ రజిని, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్స్ హ్యూమానిటీస్ డీన్ ప్రొఫెసర్ అనురాధ, స్పిన్నింగ్ వీల్స్ లీడ్ పార్టనర్‌షిప్ ఏఎఫ్ హెచ్ భువన సుబ్రహ్మణ్యం, చిత్రం నిర్మాత మరియు గురు గ్రూప్ వ్యవస్థాపకురాలు సునీత తాటి, ఫౌండర్ హెడ్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్ టాలెంట్ ఆక్టివేషన్ భావేష్ పటేల్, విశ్వవిద్యాలయం అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యస్వీయూలో ఏపి శాసనసభ బిసి సంక్షేమ కమిటీ సమీక్ష



తిరుపతి(టీటీడి), అక్టోబర్ 5, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లోచిత్తూరుజిల్లా ( పూర్వ) విశ్వవిద్యాలయల పరిపాలకులతో ఆంధ్రప్రదేశ్ శాసనసభ వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించింది. కమిటీ అధ్యక్షులు శ్రీ రమేశ్ యాదవ్, సభ్యులు వంశీకృష్ణ లను యస్వీయూ ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ స్వాగతించారు. యస్వీయూలో పాలనాపరమైన పోస్టుల్లో బిసి లకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. యస్వీయూ రిజిస్ట్రార్, ద్రావిడ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వేణుగోపాల్ రెడ్డి, వేదిక్ యూని వర్సిటీ రిజిస్ట్రార్ డావ రాధేశ్యామ్, స్విమ్స్ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డావ అపర్ణ,వెటర్నరీ యూనివర్సిటీ పక్షాన డావ రవి పాల్గొని తమ విశ్వవిద్యాలయాల్లో బిసి విద్యార్థుల అడ్మిషన్లు, ఉద్యోగ రోస్టర్ విధానంపై నివేదికలు కమిటీకి అందజేశారు.కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ తనకు యస్వీయూ పేరు వింటే ఉన్నతమైన గౌరవభావమని, యస్వీయూలో యం. యల్. సి.గా బి సి శాసనసభా కమిటీ అధ్యక్ష హోదాలో పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. కమిటీ ముఖ్యమంత్రి గారికి బిసిల అభివృద్ధి, సమస్యలపై నివేదికలను తయారుచేసి అందిస్తుందని,వీలైనంత వరకు సత్ఫలితాలకోసం కృషిచేస్తుందని అన్నారు. కార్యక్రమాన్ని యస్వీయూ బి సి సెల్ అధ్యక్షులు ఆచార్య రమశ్రీ పర్యవేక్షణ చేశారు. డావ పి సి వెంకటేశ్వర్లు , పచ్చారు నారాయణ గౌడ్, వెంకటాద్రి యాదవ్ ,శివశంకర్ నాయక్ తదితరులు కమిటీకి తమ స్పందనలు తెలియజేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజారోగ్యానికి రక్ష


- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిగాదంకి హెల్త్ క్యాంప్ ను సందర్శించిన కలెక్టర్ వెంకటరమణారెడ్డి



పాకాల, అక్టోబర్ 5,మనం న్యూస్: వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం పాకాల మండలం గాదంకి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌ను చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తాను కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన ప్రజల కోసం రెండు నెలల క్రితమే వైద్య పరీక్షలకు ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. చంద్రగిరి స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం వైద్య ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష.. ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తోందన్నారు. హెల్త్ క్యాంప్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుండటంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. ప్రత్యేకించి బీపీ, షుగర్, గుండె తదితర వైద్య పరీక్షలు చేపడుతున్నారు. స్వగ్రామంలో కార్పొరేట్ వైద్యం అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి హెల్త్ క్యాంప్ ను సందర్శించారు. ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైద్య సిబ్బందికి సలహాలు సూచనలు చేశారు.

## మనదేశం అన్ని మతాలకు నిలయం

- ఎంఇఓ బాబ్జి



పాకాల, అక్టోబర్ 5, మనం న్యూస్: మన దేశం అన్ని మతాలకు నిలయమైనదని తిరుపతి జిల్లా పాకాల మండలం విద్యాశాఖాధికారి బాబ్జి అన్నారు.నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా గురువారం యమ్.ఆర్.సి.నందు అమృత కలశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పాఠశాలల నందు విభిన్న రకాల మట్టితో తయారు చేసిన కలశాలతో ఈ అమృత కలశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మన దేశం సంస్క ృతి, సంప్రదాయాలకు ఆలవాల మైందని అన్నారు.అన్ని రకాల పంటలు పండిస్తున్నామని పేర్కొన్నారు. మన దేశంలో వరి ప్రధానమైన ఆహార పంట అని అన్నారు.ఎన్ని మతాలు వారు, జాతుల వారు ఉన్నప్పటికీ అందరూ కలసి మెలసి ఉన్నామని అన్నారు. అందుకే మన దేశ సంస్క ృతి,సంప్రదాయం అంటే ప్రపంచంలో అందరికీ చాలా గౌరవం అని అన్నారు.యమ.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించేలా చూడాలని ఉపాధ్యాయులకు భాద్యత ఉందని అన్నారు.ఏర్పాటు చేసిన అమృత కలశాన్ని జిల్లా అధికారులకు అందచేస్తాం అని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సి.ఆర్.పి.లు ,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ లేని గ్రామసభ



రామచంద్రాపురం, అక్టోబర్ 5, మనం న్యూస్: రామచంద్రాపురం మండలలో చిట్టాతూర్ కాలేపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామసభ నందు సర్పంచ్ రాకపోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ఇలా గ్రామ సభలకు రాకపోవడం సర్పంచ్ గారికి అలవాటుగా మారిపోయింది. తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన గ్రామస్తులకు సర్పంచ్ గ్రామపంచాయతీలో నివసించకపోగా గ్రామ సభలకు సైతం రాకపోవడన్ని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. తరువాత పంచాయతీ కార్యదర్శి అభ్యర్థన మేరకు యంపిటీసి మంజుల మరియు యస్వంత్ రామిరెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది.

## శభాష్ పోలీస్.. తల్లిదండ్రుల వద్దకు తేజస్

కుప్పం, అక్టోబర్ 5, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ సంబంధించి విజయలక్ష్మి వీధిలో నివాసం ఉంటున్న గోపి కుమారుడు తేజస్ సోమవారం అదృశ్యం మూడు రోజుల వ్యవధిలోని కుప్పం పోలీసులు చాకచక్యంగా తేజస్ ను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. నడుమూరులో ఎనిమిదో తరగతి చదువుకుంటున్న తేజస్ సోమవారం అదృష్టమయ్యాడు అయితే తేజస్ విజయవాడలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్లో ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు గుర్తించి అతన్ని తీసుకువచ్చి తలిదండ్రులకు అప్పగించినట్లు సీఐ శ్రీదర్ తెలిపారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష



రామసముద్రం, అక్టోబర్ 5, మనం న్యూస్: రామసముద్రం మండలంలోని కేసీపల్లె పంచాయతీలో సచివాలయం నందు గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్యస్పందన లభించింది. సర్పంచ్ శ్రీనివాసరెడ్డి,ఎంపీపీ కుసుమ కుమారి,సింగిల్ విండో చైర్మన్ కేశవ రెడ్డి,మాజీ మండలకన్వీనర్ భాస్కర్ గౌడు వైస్ ఎంపీపీ రమణ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తపనతో ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి,తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మనకోసం ప్రవేశపెట్టాలని, ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.వైస్ ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ నెలరోజుల పాటు ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయనున్నారు.ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించమన్నారు మాజీ సీఎంరాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినఆరోగ్యశ్రీపథకం ద్వారా ఎన్నోకుటుంబాలకు కార్పొరేట్ వైద్యం అందించారు. ఆయన తనయుడు జగనన్న ప్రతి కుటుంబ ఇంటివద్దకే డాక్టర్లను పంపి వారిఆరోగ్యం గా ఉన్నారాలేరా సర్వేచేయడం జరిగుతుందిఅన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యం గా ఉండాలని ఆయన కోరిక, ఐసీ డి ఎస్ చంద్రకాంతమ్మ వారి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో, వైసీపీ కనగాని గెవ్వన్న, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ కృష్ణారెడ్డి,సర్పంచులు శ్రీనివాసరెడ్డి, మినికి సుబ్బారెడ్డి, సచివాలయ కన్వీనర్ బాబు స్వామి, ఎంపీడీవో నారాయణస్వామి, ఎస్ఐ చంద్రశేఖర్ డిప్యుటీ తహసీల్దార్ శ్రీ నివాసరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని లీల,వైద్య సిబ్బంది, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, ఏ ఎన్ఎంలు మరియు పోలీస్ సిబ్బంది ,నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుధమ్మ రాకతో.. మురిసిన మురికివాడలు

- నీ రాక కోసం పల్లె బాటలే ఎదురుచూసెనమ్మ
- మీ ఆడపడుచును ఆశీర్వదించండి అండగా ఉంటా
- డైనమిక్ లీడర్ పులివర్తి సుధా రెడ్డి

చిన్నగొట్టిగల్లు, అక్టోబర్ 5, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ చంద్రగిరి ని యోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి డైనమిక్ లీడర్ పులివర్తి సుధా రెడ్డి రాకతో 9 నెలలుగా పట్టిపీడిం చిన సమస్యకు శాశ్వత పరిష్కారం దొర కడంతో ఆ ఊరి పల్లె ప్రజలందరూ చిరునవ్వులతో చిందులేసారు. గురువారం ఎర్రవారిపాలెం మండలంలోని చింతగుంట కమళ్ళ పంచాయతీలలో బాబు తోనే నేను సైతం అనే నినాదంతో మీ ఇంటికి మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ చంద్రబాబు నాయుడు త్వ రలోనే కడిగిన ముత్యంలా జైలు నుంచి తిరిగి వస్తారని ఆమె తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. 2024లో అధికారం చేపట్టబోయేది మాత్రం తె లుగుదేశం పార్టీనే అని బాబు సారధ్యంలో రాష్ట్ర ప్రగతి పురోభివృద్ధిని సా.దిస్తుందని అన్నారు.

చంద్రగిరి నియోజకవర్గంలో మీ ఆడపడుచుగా మీ ముందుకు వచ్చి వేడుకొంటున్న ఎమ్మెల్యేగా పులివర్తి నానికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని అప్పుడు అభివృద్ధి అంటే ఏమిటో నిరూపిస్తామన్నారు. చిన్నబయలు పచ్చారవాండ్ల పల్లి దళిత వాడలలో 9 నెలలుగా వెదురు బొంగే విద్యుత్ స్తంభం మారింది. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు తెలియ జేసినను వారు పట్టించుకున్న పాపాన పోలేదు. ఉదయించిన సూ ర్యుడు కూడా ఆ మారుమూల గ్రామం వైపు కన్నెత్తి కూడా చూడలేదేమో చీకటి పడితే విషపు పురుగుల కంట పడకుండా బిక్కు బిక్కు మంటూ జీవనం కొనసాగించే ఆ దళితవాడుకు పులివర్తి సుధా రెడ్డి రాకతో వెదురు బొంగులు విద్యుత్ స్తంభాలుగా మారి విద్యుత్ దీపాలు వెలగడంతో ఆ పల్లె జనాలు సంతోష ఆనందాలతో మురిపెంగా మురిసిపోయారు. వాడ వాడలే పులివర్తి సుధా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన మండల అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాధ్, మురళి, కార్యదర్శి మహేష్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, మధు, మునిర త్నం నాయుడు, రాజకుమారి, నాగభూషణం, రమణ, నిరంజన్, అశోక్ రెడ్డి, చిన్నపరెడ్డి, రామచంద్రయ్య, ప్రసాద్ నాయుడు,జగదీష్, వేణుగోపా ల్, మనోహర్ నాయుడు, గుర్రప్ప, గురు, కేశవులు నాయుడు రఘు, రాజ శేఖర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాలలో తిరుగులేని అభివృద్ధి

- తుడా అధ్యక్షులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



పాకాల, అక్టోబర్ 5,మనం న్యూస్: వైసిపి పాలనలో గ్రామాలలో తిరుగులేని అభివృద్ధి జరిగిందని తుడా అధ్యక్షులు,చంద్రగిరి వైసిపిఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. పాకాల మండలం ఉప్పర పల్లి పంచాయతీలో గురువారం గడప గడపకు మహా పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా ప్రతి గడపలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తూ, అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపుతూ ముందుకు కదిలారు.ఈ పాదయాత్ర సూరినేనివారిపల్లి, అగ్రహారం, నన్నూరి వారి పల్లి గ్రామాలలో కొనసాగింది ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలను విజయవంతం చేయండి



రామచంద్రపురం, అక్టోబర్ 5, మనం న్యూస్: మండలం దసరా మహోత్సవాలు ఈనెల 15 నుంచి ప్రారంభమై 24వ తేదీతో ముగిస్తుందని ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ తెలిపారు గురువారం రాయల్ చెరువు కట్ట కింద వద్ద గల రాయల వారి మండపంలో దసరా మహోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది రోజులు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అమ్మవారి అవతారంలో అలంకరణ చేసి అనపల్లి నుంచి పరమాల వరకు అన్ని గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని చెప్పారు గ్రామాల ప్రజలు అమ్మవారికి పూజా కార్యక్రమంలో అందించి దసరా మహోత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు అలాగే రాయలవారి మండపంలో 24న శ్రీ కాలభైరవ కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు కార్యక్రమంలో ఏకవీర సేవా ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వెంకట్రామప్ప కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన వైసీపీ నేతలు

శాంతిపురం, అక్టోబర్ 5, మనం న్యూస్: రాళ్ళబూదుగూరు పంచాయతీ సాతు గ్రామానికి చెందిన వెంకట్రామప్ప కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. వెంకట్రామప్ప కుటుంబానికి వైసీపీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ మృతుడి కుటుంబానికి అంతక్రియల ఖర్చుల కోసం ఎమ్మెల్సీ భరత్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాళ్ళ బూదుగూరు గ్రామ సర్పంచ్ లక్ష్మి మురుగేశ్, మండలకో ఆప్షన్ నిసార్,వైసీపీ నేతలు రమేష్,అప్పిరెడ్డి గోవిందరెడ్డి, రఘుపతి, వార్డ్ మెంబర్ రంగారెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ మారియప్పన్‌కు ఉత్తమ అనువాద పురస్కారం



కుప్పం, అక్టోబర్ 05, (మనం న్యూస్): ద్రావిడ విశ్వవిద్యాలయ తమిళ అనువాద అధ్యయన శాఖ లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి మరియప్పన్‌కు ఉత్తమ అనువాద పురస్కారం లభించింది. తెలుగు ప్రముఖ రచయిత బి. అజయ్ ప్రసాద్ తెలుగులో రచించిన సన్న కథలు గ్రంథాన్ని తమిళంలో అత్తంగిమలై గా అనువదించారు. ఈ అనువాదానికి గాను చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో తమిళనాడు ప్రముఖ రచయిత రామకృష్ణన్, పద్మభూషణ్ సిప్పి బాలసుబ్రమణ్యం, పొల్లాచి నా మహాలింగం అనువాద కేంద్రం నా మాణిక్యంల చేతుల మీదుగా డాక్టర్ జి. మరియప్పన్ ఉత్తమ అనువాద పురస్కారంతోపాటు రూ. 25 వేల రూపాయల నగదు బహుమానం అందుకున్నారు. ఈ సందర్భంగా ద్రావిడ వర్సిటీ వీసి ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టర్ ఆచార్య టి. అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఏకే వేణుగోపాల్‌రెడ్డి, డీన్ అకాడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం అభినందనలు తెలిపారు. ద్రావిడ భాషల పరిరక్షణకు, అనువాద సాహిత్యానికై ఏర్పాటు చేసిన ద్రవిడ వర్సిటీ అనువాద సాహిత్య అభివృద్ధికి సహాయ సహకారం అందిస్తుందన్నారు. వర్సిటీలోని అధ్యాపకులు మరిన్ని అనువాదాలు చేయాలని పిఆర్ఓ దుర్గ ప్రవీణ్ సూచించారు.

## కొబ్బరి తోటను పరిశీలించిన ఉద్యానవన శాఖ అధికారిణి



పాకాల, అక్టోబర్ 05, (మనం న్యూస్): రైతులు ఈ మధ్య కాలంలో కొబ్బరిలోని పొట్టి రకాలయిన గంగా బోండం,చౌ గాట్ ఆరంజ్ డ్వార్ఫ్, చెన్నంగి, సెలోన్, డీజె సంపూర్ణ వంటి రకాలపైన ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు అని పాకాల మండల ఉద్యానవన శాఖ అధికారిణి ఎస్. శైలజ గురువారం అన్నారు. రైతులు కొబ్బరి చెట్లను ఎక్కువగా పొలంలోని గట్లపైన మరియు సూటి పంటగా నాటడం జరుగుతోంది. ఈ రోజు పాకాల మండలం గోర్పాడు గ్రామంలోని ఎస్.రామయ్య కొబ్బరి తోటను పరిశీలించడం జరిగింది. సాధారణంగా లేత కొబ్బరి తోటలలో 2 నుండి 10 సంవత్సరముల వయసు గల తోటలలో రైనోసెరస్ బీటిల్ (కొమ్ము ముక్కు పురుగు)ఉధృతి ఎక్కువగా ఉండటం గమనించడం జరుగుతోంది. దీని వలన కొబ్బరి పట్టలు చివరలు వి ఆకారములో కనిపించడం, సుడి భాగాన్ని కొరకడం వలన సుడి ఊడి పడిపోయి చెట్టు చనిపోవడం రైతులు ఎక్కువగా గమనించడం జరుగుతోంది. ఈ పురుగు వృద్ధికి అనుకూలమైన కాలం జూన్-అక్టోబర్ మాసములు. దీని నివారణకు రైతులు రైనోలూర్ ఫెరమోన్ బకెట్లను ఎకరమునకు 2 పది అడుగుల ఎత్తులో పెట్టుకోవడము వలన ఈ పురుగులను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు అని తెలిపారు. ఈ కొమ్ము ముక్కు పురుగులు రాత్రి సమయంలో ఎక్కువగా సంచరిస్తాయి కనుక ఎరకు ఆకర్షించబడి బకెట్‌లోని నీటిలో పడి చనిపోవడం జరుగుతుది. ఈ పెరమోన్ ఎర చిన్న చెక్క ముక్క లేదా చిన్న ప్లాస్టిక్ ట్యూబ్ రూపములో ఉంటుంది. ఇది 60 రోజుల వరకు మాత్రమే పని చేయడం జరుగుతుంది కనుక రైతు తిరిగి కొత్త లూర్‌ను పాత లూర్ స్థానంలో తప్పకుండా అమర్చుకోవాలి మరియు ఈ బకెట్లను 15 రోజులకు ఒకసారి స్థలం మారుస్తూ కట్టుకోవడం వలన కొబ్బరితో కొమ్ము ముక్కు పురుగు ఉధృతి నుండి తోటలను సులువుగా సంరక్షించు కోవచ్చును అని చంద్రగిరి ఉద్యాన అధికారిణి ఎస్. శైలజ తెలిపారు. రైతులు ఈ రైనో లూర్ ట్రాప్స్‌ను ఆన్లైన్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు మరియు సమాచారం కొరకు రైతు బరోసా కేంద్ర సిబ్బంది ద్వారా తెలుసుకోవచ్చు. ఒక లూర్ మరియు బకెట్ ధర కలిపి దాదాపు 500 రూపాయలు లోపు ఉంటుంది. ఈ పురుగు ఎక్కువగా బాగా మగ్గని పశువుల ఎరువు కుప్పలలో ఉంటుంది కనుక తోటలో ఎరువుల దిబ్బలు మరియు కలుపు లేకుండా జాగ్రత్త వహించాలి. ఈ విధంగా మంచి యాజమాన్య పద్ధతులు పాటించడం వలన కొబ్బరి తోటలను కొమ్ము ముక్కు పురుగు నుండి కాపాడు కోవచ్చు అని తెలిపారు.

## శాంతిపురం మండలంలో తూనికలు, కొలతల అధికారి తనిఖీలు



శాంతిపురం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : శాంతిపురం మండల సచివాలయ కేంద్రంలో గురువారం తూనికలు మరియు కొలతల ఇన్‌స్పెక్టర్ రమాదేవి సిబ్బందితో కలిసి రేషన్ డీలర్లకు సంబంధించిన తూకపు యంత్రాలను పరిశీలించి సంబంధించిన తునికరాళ్ళు మరియు తూనిక పరికరాలకు రెన్యువల్ చేయించి వీటికి సంబంధించి రశీదులు ఇవ్వడం జరిగింది, మండలంలోని రేషన్ డీలర్లు అందరూ వారి యొక్క తూనిక పరికరాలకు సచివాలయ కేంద్రంలో వీరి కోసం ఏర్పాటుచేసిన తనిఖీలలో వారి పరికరాలను రెన్యువల్ చేయించుకున్నారు. వ్యాపారులు తూకాలలో మోసాలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తూనికలు మరియు కొలతల ఇన్‌స్పెక్టర్ రమాదేవి తెలిపారు.

# చంద్రబాబు అక్రమ అరెస్టు సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు

- కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే కాలం దగ్గర పడింది
- 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయం
- టిడిపి నాయకులు వైయస్సార్ ప్రభుత్వానికి హెచ్చరిక



బంగారుపాలెం, అక్టోబర్ 05, (మనం న్యూస్): మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి.తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి చంద్రబాబు మీ అరెస్ట్ చేసి రాజమండ్రి జైల్లో పెట్టి 27 రోజులు పూర్తయిన ఇంతవరకు మా నాయకుడిని వదలకుండా రాజమండ్రి నిర్బంధించిన మంచిది కాదని కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వానికి 27 రోజులుగా బంగారుపాలెం మండలంలోని తెలుగుదేశం పార్టీ కాలనీ ముందు బెంగళూరు చెన్నై జాతీయ రహదారి పక్కనే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ భాష్యం వంశి. పార్లమెంటు సభ్యులు 170 గొల్లపల్లి సర్పంచ్ సంగం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడు. మాజీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మార్కెట్ మాజీ చైర్మన్జయచంద్ర నాయుడు. బీసీ సెల్ పార్లమెంటు మాజీ ఎంపీటీసీ కోదండ యదవ.జనార్ధన్ గౌడ్. తెలుగుదేశం పార్టీ తగ్గువారిపల్లి వైస్ సర్పంచి ఉపాధ్యక్షులు లోకనాథ నాయుడు. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. మొగిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజు. తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ ఎత్తున దిగుంగత ముఖ్యమంత్రి చిత్రపటాని ఉంచి పూలమాల వేసి పూజలు చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయించి ఇబ్బందులు పెట్టడం మానుకోకపోతే 2024 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మా మాజీ ముఖ్యమంత్రి వదిలి పెట్టాలని తెలుగుదేశం పార్టీ నాయకులు నిరాహార దీక్షలు తెలిపారు. అనంతరం వంశి రాష్ట్రంలో ఏ తప్పు చేయని నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. అంతకుముందు 170 గొల్లపల్లి సర్పంచి పార్లమెంటు సభ్యులు చంద్రబాబు నాయుడు కుటుంబం పైన అంత ఖర్చు సాధింపు తగదని అన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ జయచంద్ర నాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నా కుటుంబం పైన కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి తగదని త్వరలో ఏ తప్పు చేయకదా చేయకుండా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విడుదలతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తో పాటు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పూతలపట్టు మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి. దేవాని. దేవా. రాధిక. చంద్రశేఖర్. రైతు నాయకుడు రాజేంద్రనాయుడు. నరసింహనాయుడు. భాస్కర్. చిరంజీవి. డీలరు రాధాకృష్ణ. బాబు. కుమార్ స్వామి నాయుడు. మండల ఎస్సీలు అధ్యక్షులు రవి. అను. ప్రజల కార్యదర్శి పూతలపట్టు నియోజకవర్గం జాకీర్. మైనార్టీ సెల్ అధ్యక్షులు ఆరిపో. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎంపీపీ



బంగారుపాలెం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలోని సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురచిత కార్యక్రమాన్ని గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వని చేసుకోవాలని మండల ఎంపీపీ అమరావతి అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ మన జగనన్న ఆరోగ్య సురచిత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.అలాగే గ్రామాల్లో జ్వరము తలనొప్పి షుగరు బిపి సంబంధించిన వ్యాధుల గురించి ఎక్కడెక్కడికో వెళ్లి ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవడం ఇబ్బందిగా ఉందని మన జగన్ మోహన్ రెడ్డి వారి గ్రామంలోని ఆసుపత్రిని ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గ్రామాల్లో జగనన్న ఆరోగ్య శ్రీ క్యాంపులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. జిల్లాలో మండలాల్లో గ్రామాల్లో ప్రతి ఒకరు జగనన్న ఆరోగ్య సురక్షిత కార్యక్రమాన్ని సద్విని చేసుకోవాలని ఎంపీపీ అమరావతి అన్నారు. పలు వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు రోగులకు వైద్య శిబిరం ఉచితంగా నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ఇస్తున్న పలు రకాల పిండివంతలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి. ఇన్చార్జి తాసిల్దార్ అనిల్ కుమార్ రెడ్డి. ఇన్చార్జి ఈఓఆర్డి పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్. డాక్టర్లు మురళి. రోహిత్. స్థానిక సర్పంచి రమేష. ఆశా వర్కర్లు. ఏఎన్ఎంలు. పంచాయతీ కార్యదర్శులు. పంచాయతీ కన్వీనర్ పద్మనాభ నాయుడు. మోహన్. పలువురు పంచాయతీ కార్యదర్శులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న బియ్యం స్మగ్లర్ అరెస్ట్



కుప్పం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : కుప్పం మునిసిపాలిటీకి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఆర్. నెం. 02/2016 బియ్యం అక్రమ రవాణాకు సంబంధించి పరారీలో ఉన్న బియ్యం స్మగ్లర్ వెంకటేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు అర్బన్ సీఐ శ్రీధర్, ఎస్సై శివకుమార్ తెలిపారు. 2016 నుండి వెంకటేష్ పరారీలో ఉండగా కుప్పం కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ ఇచ్చిన నేపథ్యంలో పలమనేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి వెంకటేష్‌ను తమిళనాడు రాష్ట్రం పర్ఘూర్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

## సరైన ఓటర్ల జాబితా తయారీకి కృషి చేయండి

- కమిషనర్ హరిత



తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 05, (మనం న్యూస్): రానున్న సాధారణ ఎన్నికలలకు తిరుపతి అసెంబ్లీ నియోజక వర్గపు ఓటర్ల జాబితా తయారీకి అవసరమైన విచారణలు సకాలంలో పూర్తి చేసి, 27 అక్టోబర్ 2023 తేదీన ప్రకటించనున్న ముసాయిదా ఓటర్ల జాబితా సమయానికి క్లైములు సిద్ధంగా వుంచుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత బిల్వోలకు ఆదేశాలు జారీ చేసినారు. తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో గురువారం బిల్వోలకు నిర్వహించిన సమావేశంలో కమిషనర్ హరిత మాట్లాడుతూ డూప్లికేట్ ఓటర్లకు సంబంధించిన ఫారం ఏ విచారణలు చేయవలయునని సూచించారు. ఓటర్లను తొల గించు విషయంలో జాగ్రత్త వహించి, విచారణలు పూర్తి స్థాయిలో చేయవలయునని, మరణ ధ్రువీకరణ పత్రములు ఉన్న క్లైములను మా త్రమే జాబితానుండి తొలగించుటకు సిఫార్సు చేయవలయునని, ఒకే ఇంటినందు 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉంటె వివరాలు సేక రించవలయునని, ఫారం బి నోటీసులు జారీ చేసిన వారి విషయంలో, మరొక్కసారి ఇంటింటికి వెళ్లి విచారణ చేయవలయునని, ఎటు వంటి ధ్రువపత్రములు లేకుండా ఓటర్లను తొలగించరాదని ఆదేశం చారు. ఈ సమావేశంలో తిరుపతి అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమీషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, స్మార్ట్ సిటీ జి.ఎం చంద్ర మౌళి, నియోజకవర్గంలోని అందరు సూపెర్వైజర్లు, బీఎల్వోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాపారస్తులందరూ ఐక్యమత్యంతో ఉండాలి

- చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవం
- చైర్మన్ కె.వి చౌదరి



తిరుపతి, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇన్వెస్టీమెంట్ పెడరేసన్ రాయలసీమ జోన్ ఛైర్మెన్‌గా కే.వి. చౌదరి వ్యాపారస్తులందరూ ఐక్యమత్యంతో ఉండాలి తమసమస్యలను పరిష్కరించు కోవాలని అన్నారు. గురువారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో చైర్మన్ కె.వి. చౌదరి మాట్లాడుతూతిరుపతి నుండి కే. రగురామి రెడ్డి, అన్ని జిల్లాలలోనూ సభ్యులచే గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి సమస్యలను మంచి పరిష్కారం పొందేవిధంగా ప్రయత్నం చేస్తాను, అదేవిధంగా తిరుపతిలో జిల్లా స్థాయి జోనల్ స్థాయి లోకూడా అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు. మీకు ఏ రకమైన సమస్యలు ఉన్నాగాని వ్యాపారస్తులు అందరూ ఐకమత్యంగా ఉండి మనము మంచితనంతో మన యొక్క సమస్యలను తెలిపే సమస్యలను పరిష్కరించుకోవాలని అలాగే వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని అదేవిధంగా ప్రభుత్వం వారికి మంత్రులు గానీ ముఖ్యమంత్రిగాని నా విన్నపము పన్ను లేక వసూళ్లలో మేము ముందుండి పన్నులు వసూలు చేసెందులో మేము ముందుంటామని, మాకు ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో కొంత స్థానం ఇప్పిస్తే అక్కడ రూములు నిర్మించుకొని తద్వారా మా యొక్క వ్యాపారాలకు ఈ యొక్క సమస్యలు రాకుండా కొనసాగించుకుంటామని, మేము అన్ని విధాల ప్రజలకు సేవ చేయగలమని ప్రభుత్వానికి కూడా ఎప్పుడు ఏ అవసరం ఉన్నా వ్యాపారస్తుల సంఘాల నుంచి ముందుండి మీకు సహకరించి మన ప్రభుత్వానికి మన ప్రజలందరికీ సేవ చేసుకునే విధంలో ముందుంతామని తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పుట్లూరు భాస్కరరావు మాజీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు.

## రాజకీయ కక్ష ,కుట్ర కలగలిపి చంద్రబాబు అరెస్ట్

- పులివర్తి వినీల్
- పల్లె పల్లెలో బాబుతో అండగా టిడిపికరపత్రాల పంపిణీ



చంద్రగిరి, అక్టోబర్ 05, (మనం న్యూస్): రాజకీయ కక్ష కుట్ర కలగలిపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వివరిస్తూ బాబుతో నేను అనే కరపత్రాలను చంద్రగిరి మండలం వినీల్ ప్రతి పల్లెలో, ప్రతి వాడలో ప్రజలకు వివరిస్తూ గురువారం సాయంత్రం భీమవరం, చిన్న రామా పురం, బి కొంగరవారిపల్లి, శేషాపురం, కందులవారి పల్లి గ్రామాలలో కరపత్రాలను పంపిణీ చేశారు. గత కొద్దిరోజులుగా వాడవాడలలో తిరుగుతూ చంద్రబాబును అరెస్టు చేయటానికి జగన్ అండ్ కో వైసిపి పన్నిన కుట్రలను వినీల్ వివరిస్తూ పర్యటిస్తున్నారు. గ్రామాలలో వినీల్ కు కార్యకర్తలు అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు, హారతులతో, యువత టపాకాయలు పేలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. వినీల్ కరపత్రాలను పంచుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని, చంద్రన్న అరెస్టు రిమాండులలో రాజకీయ కోణం ముడిపడి ఉందని తెలిపారు. లోకేష్ బాబుపై కూడా అక్రమ కేసులు బనాయించి, ఎదురులేని మూర్ఖపు పరిపాలన చేయాలని వైసిపి చూస్తున్నట్లు ఆయన వివరించారు. అంతే కాకుండా ఇప్పటివరకు ఎటువంటి ఆధారాలను సిఐడి అధికారులు పొందుపరచలేక పోతున్నారని చెప్పారు. వీటన్నిటికీ 2024లో ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు. తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గానికి సమర్థవంతమైన నాయకుడైన పులివర్తి నానికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## నాడు నేడుకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన

కర్నూలు, అక్టోబర్ 05, (మనం న్యూస్) : నాడు నేడుకి సంబంధించి పెండింగ్లో ఉన్న టాయ్లెట్, కిచెన్ షెడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీలను జిల్లా కలెక్టర్ డాక్టర్.జి. సృజన టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులతో రీ సర్వే, నాడు నేడు, హౌసింగ్ తదితర అంశాల మీద జిల్లా కలెక్టర్ డాక్టర్.జి. సృజన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాడు నేడుకి సంబంధించి పెండింగ్లో ఉన్న 5 టాయ్లెట్ నిర్మాణాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్‌కి సంబంధించిన నాలుగు కిచెన్ షెడ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీలను కలెక్టర్ ఆదేశించారు. అలాగే అదనపు తరగతి నిర్మాణాల పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీ సర్వేకి సంబంధించి కరెక్షన్స్ తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో సమగ్రంగా పరిశీలించి జాయింట్ కలెక్టర్ లాగిన్‌కు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్‌కి సంబంధించి ఆదోని, ఎమ్మిగనూరు, క్రిష్ణగిరి, నందవరం, కర్నూలు, గూడూరు అర్బన్, కోడుమూరు మండలాల్లో జీరో పురోగతి నమోదు చేశారని, ఇకపై జీరో పురోగతి నమోదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. బేస్మెంట్ లెవెల్ నుండి కంప్లిషన్ స్థాయి స్టేజ్ కన్వర్షన్‌లలో గూడూరు మండలం జీరో పురోగతి నమోదు చేశారని పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సోక్ పిట్స్ శాంక్షన్స్‌కి సంబంధించి చిప్పగిరి, ఎమ్మిగనూరు మండలాలలో ఎక్కువగా ఉన్నాయని, మిగిలిన మండలాలలో కూడా కొన్ని ఉన్నాయని, శుక్రవారం సాయంత్రం నాటికి 100 శాతం శాంక్షన్ చేసే పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కు సంబంధించి ఏ ప్రదేశంలో ఎంత సమయానికి ఏ తేదీలో క్యాంప్ నిర్వహిస్తున్నారనే విషయం ప్రజలకు తెలియజేసే విధంగా తగిన ప్రచారం చేయించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తహాసిల్దార్లు, ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి సర్వే లో రిజిస్టర్ చేసుకోకపోయినా క్యాంపు వద్దకు వచ్చి కూడా ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అనే విషయాన్ని తెలియచేయాలన్నారు. కచ్చితంగా క్యాంప్ ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాలని, సాయంత్రం 5 గంటలలోపు క్లోజ్ చేసే పరిస్థితి ఉండకూడదని పేర్కొన్నారు. క్రౌడ్ మేనేజ్మెంట్ సక్రమంగా నిర్వహించాలని, టోకెన్‌లు ఇవ్వడంలో లిమిట్ ఉండకూడదని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ వద్ద వచ్చే ప్రజలకు తప్పకుండా ఫోల్డర్లు మరియు బ్యాగులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో ని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ మూడు డివిజన్లో ఖచ్చితంగా డేటా ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకోవాలని, డేటా ప్రాసెసింగ్ సెంటర్ నందు ఉన్న టీమ్ ఏ విధంగా పని చేస్తున్నారు అని అప్పుడప్పుడు రీ సర్వే డిటి, డెప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్ తనిఖీ చేయాలని అందుకు అనుగుణంగా ఆర్డీవోలు కూడా మానిటర్ చేయాలని ఆర్డీఓ ని అదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో సర్వ శిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్, ఇంచార్జ్ హౌసింగ్ పిడి సిద్ధ లింగమూర్తి, డీఎంహెచ్వో డా. రామగిడ్డయ్య జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం జైలు నుంచి వైసీపీ బహిష్కృత నేత విడుదల

రాజమహేంద్రవరం, అక్టోబర్ 05, (మనం న్యూస్): వైసీపీ బహిష్కృత నేత కంచేటి సాయి రాజమహేంద్రవరం జైలు నుంచి విడుదలయ్యారు. పల్నాడు పోలీసులు సాయిపై పీడీ యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేసి రాజమహేంద్రవరం జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అరెస్టుపై కంచేటి సాయి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తనపై కక్షపూరితంగా పీడీ చట్టం ప్రయోగించి అరెస్టు చేశారని పిటిషన్లో పేర్కొన్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఇసుక తవ్వకాలపై సాయి పోరాటం చేశారు. దండా నాగేంద్ర ద్వారా జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ)లో సాయి కేసు వేయించారు. దీంతో ఎమ్మెల్యే శంకరరావు ప్రోద్బలంతోనే తనపై కేసులు పెట్టారని సాయి ఆరోపించారు. పిటిష్న విచారణ చేపట్టిన న్యాయస్థానం. అక్రమ అరెస్టును తప్పుబట్టింది. సాయిని వెంటనే విడుదల చేయాలని ఆదేశించింది.

# 31 నాటికి అన్ని గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి

- నవంబరు 30వ తేది నాటికి ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన





కర్నూలు, అక్టోబరు 05, (మనం న్యూస్): రీ సర్వేకి సంబంధించి ఫేస్ 3 కింద కేటాయించిన అన్ని గ్రామాల్లో అక్టోబర్ 31వ తేది నాటికి గ్రౌండ్ ట్రూతింగ్ చేయడంతో పాటు నవంబరు 30వ తేది నాటికి ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రీసర్వే అంశంపై కర్నూలు, పత్తికొండ డివిజన్ మండలాల తహశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్లతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి ఫేస్ 3 కింద కేటాయించిన అన్ని గ్రామాల్లో అక్టోబర్ 31వ తేది నాటికి గ్రౌండ్ ట్రూతింగ్ చేయడంతో పాటు నవంబర్ 30వ తేదీ నాటికి సంబంధించిన ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రీ సర్వే మీద జాయింట్ కలెక్టర్ తీసుకుంటున్న దష్టి డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, సర్వే అధికారులు తీసుకోవడం లేదని కలెక్టర్ అసంతప్తి వ్యక్తం చేశారు. ఇతర జిల్లాలో కూడా హౌసింగ్, జగనన్న సురక్ష తదితర కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ రీ సర్వేలో కూడా పురోగతి సాధిస్తున్నారని కానీ మన జిల్లాలో మాత్రం పురోగతిలో వెనుకబడి ఉన్నామన్నారు. నిర్దేశించిన గడువులోపు బాధ్యతగా విధులు నిర్వహించి లక్ష్యాలను సాధించాలన్నారు. కర్నూల్ డివిజన్‌లోని గ్రౌండ్ ట్రూతింగ్ మొదలుపెట్టని గ్రామాలకు రోవర్‌లను కేటాయించకుండా నిరుపయోగంగా పెట్టినందుకు డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేకి ఛార్జ్ మెమో జారీ చేయాలని ఎడి సర్వేని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా గూడూరు మండలం మల్లాపురం గ్రామ సర్వేయర్ అతనికి కేటాయించిన విధులను పూర్తి చేయకుండా నిర్లక్ష్య ధోరణి వహించినందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ పత్తికొండ డివిజన్‌కు సంబంధించి ఫేజ్-3లో 49 గ్రామాలు, కర్నూలు డివిజన్ కు 51 గ్రామాలు కేటాయించడం జరిగిందని, వీటి ఫైనల్ ఆర్ఓఆర్ నవంబర్ 30వ తేది నాటికి పూర్తి చేయాలన్నారు. విస్తీర్ణంను బట్టి అదనపు రోవర్స్ కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 31వ తేది నాటికి గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి కావాలన్నారు. విఆర్ఓలు, సర్వేయర్ల సమన్వయంతో రీసర్వే పనిని పూర్తి చేయాలన్నారు. రీసర్వే చేస్తున్నామని ముందుగా రైతులకు నోటీసుల ద్వారా తెలపాలన్నారు. అనంతరం గ్రామ సభ నిర్వహించాలన్నారు. రోవర్ ను గ్రౌండ్ ట్రూతింగ్ కు తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూముల హద్దులను బ్లర్‌గా ఉన్న ప్రాంతాలన్నీ గుర్తించడానికి రోవర్స్ ను వినియోగించుకోవాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ కు వెళ్ళినప్పుడు ముందుగా సరిహద్దులను నిర్ధారించడంతో పాటు రైతుల పూర్తి వివరాలను ఫోటోతో సహా విఆర్ఓ సేకరించాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్‌కు సంబంధించి డేటా ప్రాసెసింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వాటికి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఇంఛార్జిగా ఉంటారన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ లో ఏ సమస్యలు వచ్చిన ఇక్కడే పరిష్కరించాలన్నారు, అదేవిధంగా సర్వేయర్లకు ఏ విధంగా షేప్ ఫైల్స్ చేయాలో అనేదానిపై ఇక్కడే శిక్షణ ఇవ్వాలన్నారు. ఎల్పిఎం జనరేషన్ మూడు రోజుల్లోనే పూర్తి చేయాలని అలా కాకుండా మండల సర్వేయర్లు ఎక్కువ రోజులు తీసుకుంటున్నారని, అలా కాకుండా సరైన సమయంలో పూర్తి చేసేలా తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. విఎస్ లాగిన్ 9(2) నోటీసులు జనరేట్ చేసి రైతులకు ఇచ్చి గ్రౌండ్ ట్రుతింగ్ పూర్తిచేసి సదరు వివరాలతో కూడిన నోటీసును కొట్టివేతలు లేకుండా వారికి అందజేయాలన్నారు. వారికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే 10(2), సెక్షన్ 11 ద్వారా స్వీకరించాలన్నారు. రీ సర్వే డీటీలు తప్పనిసరిగా అప్పీల్స్ స్వీకరించి డిస్పోస్ చేయడంతో పాటు స్పీకింగ్ ఆర్డర్స్ ను కూడా వారికి అందజేయాలన్నారు. గ్రౌండ్ ట్రుతుంగ్ రోజుకు ఒక రోవర్‌తో 100 ఎకరాలు, ఎల్పిఎంజనరేషన్‌కు3రోజులు, విఎస్/ విఆర్ఓ లాగిన్‌లో 5 రోజులు, ఎంఆర్ఓ లాగిన్‌లో 17 రోజులు, ఆర్డీఓ లాగిన్‌లో 2 రోజులు, జాయింట్ కలెక్టర్ లాగిన్‌లో 3 రోజుల లోపు పూర్తి చేసేలా నిర్దేశిత గడువును అందరికీ జాయింట్ కలెక్టర్ వివరించారు. సమావేశంలో కర్నూలు ఆర్డీఓ హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీఓ మోహన్ దాస్, సర్వేయర్ ఎడి మణికన్నన్, విజయ సారథి, కర్నూలు, పత్తికొండ డివిజన్ మండలాల తహశీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, విఆర్ఓలు, విలేజ్ సర్వేయర్ల తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం దిశగా అడుగులు

- బైరెడ్డి సిద్దార్థ రెడ్డి నాయకత్వంలో పట్టణ అభివద్ధే మా లక్ష్యం
- మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి



నందికొట్కూరు టౌన్, అక్టోబర్ 05, (మనం న్యూస్): నందికొట్కూరు పట్టణ అభివద్ధే లక్ష్యంగా తమ అడుగులు ఉంటాయని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని శాంతి టాకీస్ ఏరియా పింజరి పేట ప్రాంతాల్లో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ పి. కిషోర్ పట్టణ అధ్యక్షులు మన్సూర్ రెండవ వార్డులో పర్యటించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వార్డులో ప్రజల నుంచి సమస్యలను తీసుకొని వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామన్నారు రోడ్లు లేని చోట సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు అదేవిధంగా స్మశాన వాటిక లకు వెళ్ళే మార్గంలో సిసి రోడ్లు వేయడం జరుగుతుందని అన్నారు షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాయకత్వంలో నందికొట్కూరు పట్టణ అభివద్ధే తమ లక్ష్యంగా ప్రతి వార్డులో పర్యటించి నెలకొన్న సమస్యలకు పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు పట్టణ ఉపాధ్యక్షులు చింత విజ్జి, పట్టణ జె.సి.యస్ కన్వీనర్ అబూబక్కర్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు జబ్బార్, 7వ వార్డు కౌన్సిలర్ నాయబ్, సచివాలయ కన్వీనర్లు ఉపేంద్ర రెడ్డి, రైతు సంఘం బాబు, మాసూం, షేక్ రహేంతుల్లా, హిదాయతుల్లా (లడ్డూ), ముత్తు,రఫీ, ఉసేన్, మహమ్మద్, అజాం,రియాజ్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## ఒంగోలు గిత్తల బండలాగు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే ఎర్రకోట



గోనెగండ్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్): మండల కేంద్రమైన గోనెగండ్ల లోని శ్రీశ్రీశ్రీ చింతల ముని నల్లారెడ్డిస్వామి దశమి ఉత్సవాలను పురస్కరించుకొని ట్రాక్టర్ యూనియన్ మరియు వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రాష్ట్రస్థాయి ఒంగోలు గిత్తల బండలాగు పోటీలను శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ప్రారంభించారు. ముందుగా గోనెగండ్ల ట్రాక్టర్స్ యూనియన్ నాయకులు మరియు మండల వైసీపీ నాయకులు సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి పూల వర్షాన్ని కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన జిల్లా పరిషత్ ఆవరణలో రాష్ట్రస్థాయి ఒంగోలు గిత్తల బండలాగు పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్స్ యూనియన్ నాయకులు మరియు మండలంలోని వైసీపీ నాయకులు ఈ పోటీలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్న తగు జాగ్రత్తలు తీసుకొని నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నసురుద్దీన్, మండల వైసీపీ యూత్ అధ్యక్షులు బందె నవాజ్, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మన్సూర్, డాక్టర్ సీనియర్ నాయకులు నాగప్ప, సాయిబాబా, మస్తాన్, మహబూబ్బాషా, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిది స్కాముల పార్టీ టీడీపీది సంక్షేమ పార్టీ

- రాక్షస పాలనకు చరమగీతం పాడదాం
- మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి తిక్కారెడ్డి




మంత్రాలయం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : వైసిపి పార్టీ స్కాముల పార్టీ, టీడీపీ సంక్షేమ పార్టీ అని మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి తిక్కారెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయంలో 26వ రోజు కౌతాళం మండలంలోని క్లస్టర్-3 ఇన్ చార్జి వెంకటపతి రాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చిన్న బసప్ప డేని ఆధ్వర్యంలో యూనిటు బూత్ ఇన్చార్జిలు అన్ని గ్రామాల నాయకులు చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలో మాట్లాడుతూ సీమోన్స్ కంపెనీలో చంద్రబాబు నాయుడు 270 కోట్లు అవినీతికి పాల్పడారని చెప్పి అక్రమ అరెస్టు చేసి రాజమండ్రి జైలులో పెట్టించారని , ఇప్పుడు 270 కోట్లు పోయి 27 కోట్లు అవినీతి జరిగిందనిఏసీబీ కోర్ట్ కు చెబుతున్నారని మరి 200 కోట్లు ఎక్కడికి వెళ్ళాయో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పాలన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు 72దేశాలలో ఉన్న ప్రజలు రోడ్లపై వచ్చి మద్దతుగా నిలిచారన్నారు. భారత దేశ చరిత్రలోనే వైకాపా పార్టీకి 151 అసెంబ్లీ సీట్లు కట్టబెట్టిన ప్రజలకు మీరు ఏం అభివద్ధి చేశారు చెప్పాలన్నారు.చంద్రబాబు ఏమి తప్పు చేశారో చెప్పలేక కోర్టులో వాయిదాలు వేయడం, కోర్టు సమయం వధా చేయడం చంద్రబాబుపై పెట్టిన కేసులకు దమ్ముంటే ఆధారాల ను చూపించాలన్నారు. వర్షాలు లేక, నదిలో నీళ్ళు లేక, లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి నీళ్ళు రాక రైతులు వేసిన పంట చేతికి రాక కన్నీళ్లు పెట్టుకుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కనబడవా ప్రశ్నించారు.రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు పాలన కావాలని కోరుకుంటున్నారన్నారు. చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటకు వస్తారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీది అధికారం చేపట్టడం ఖాయమన్నారు. అనంతరం టీడీపీ తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి పన్నగా నాగషేన్ చేతులు మీదగా దీక్షలో కుర్చున్న వారి నిమ్మరసం ఇచ్చి దీక్ష ను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండలం కన్వీనర్ పన్నాగ వెంకటేష్ స్వామి, బీసీ సీనియర్ నాయకులు నాడిగేని అయ్యన్న, చిన్న భూంపల్లి నరసింహులు, అశోక్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివ మూర్తి, మైనార్టీ అధ్యక్షులు టిప్పు సుల్తాన్, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రాజానంద్,అబ్దుల్ రెహ్మాన్, మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, బీసీ జనరల్ సెక్రెటరీ వట్టెప్ప నరసింహ, కురువ వీరేష్, ఎరిగేరి బసవరాజు, రామన్న గౌడ్, ఎస్ సి సెల్ సీనియర్ నాయకులు మారెప్ప, యోబు, రాజబాబు, దాసరి గొట్టయ్య, బెలగల్ ప్రభాకర్ రెడ్డి, హుస్సేని, రాగన్న, కేశన్న, మేకల నరసింహులు, డేవిడ్, ఈరన్న, సుజ్ఞానం, ఐ టిడిపి అధ్యక్షులు సల్మాన్ రాజ్, చిన్న బొంపల్లి నీలకంఠ, పెద్ద భూంపల్లి హనుమంతు అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వాముల దశమి ఉత్సవాలు

- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో తరలివంచిన భక్తులు



గోనెగండ్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్): మండల కేంద్రమైన గోనెగండ్లలో వెలసిన శ్రీశ్రీశ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వాములవారు కొలిచిన భక్తుల కొంగు బంగారంగా భక్తుల కోరికలు తీర్చే కలియుగ దైవము చింతలాముని నల్లారెడ్డి స్వాముల వారని భక్తులు నమ్ముతారు. భాద్రపద మాసంలో ఆదోని డివిజన్ లో అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాలలో గోనెగండ్ల దశమి ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది. ఈ ఉత్సవాలను భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. దశమి గురువారం తెల్లవారుజామున రెండు గంటలకు స్వామివారి గుఱ్ఱముపల్లకి సేవతో దశమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామివారి గుఱ్ఱము, స్వామివారు పల్లకిలో ఉదయం ఐదు గంటలకు ఆలయం నుండి ద్వారము దాటి బయటికి వచ్చిఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, స్థానికులు అందరూ స్వామి వారి అశ్వాన్ని, పల్లకిలోని స్వామి వారిని దర్శించుకుని తరించారు.భక్తులు అశ్వాన్ని సాక్షాత్తు స్వామి వారిగా భావి సారు. గుఱ్ఱం కదలికలను బట్టి స్వామివారికి వర్షం, పంటల గూర్చి భక్తులకు చెబుతారు.భక్తులు స్వామివారికి కానుకలు సమర్పించారు. స్వామి వారి పల్లకి ఆయన గురువు అయిన ఓబులేసు నరసింహా స్వామి గుడి వరకు వెళ్లి తిరిగి స్వామివారి స్తానమైన చింతాలముని నల్లారెడ్డి దేవాలయం వచ్చి తన స్తానంలో ఆశీనుడైనాడు.బుధవారం రాత్రి నుండి సాంస్కతిక కార్యక్రమాలు డ్రామా, కోలాటాలు, రంగులరాట్నాలు భక్తులను అలరించాయి.06న సాంస్కతిక కార్యక్రమాలు, 07వ తేదీన పారువేట సందర్భంగా ఎల్లమవ్వకు ప్రత్యేక పూజ, 08వ తేదీన ఆరాధన ఉత్సవంతో స్వామివారి దశమి ఉత్సవాలు ముగుస్తాయి. స్వామి వారిని కొలిచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నలుమూలల నుండే కాక తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చి కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ చింతలాముని నల్లారెడ్డి స్వామివారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించుకుంటారు. స్వామి వారిని దర్శించుకునేందుకు కులమతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా భక్తులు ప్రజలుఆయా పార్టీల నాయకులు రాబోయే ఎన్నికల్లో పదవులు దక్కాలని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ దశమి ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ తిమ్మా రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందాల ద్వారా బందోబస్తు నిర్వహిస్తారు. అలాగే దశమి ఉత్సవాలలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు ప్రోత్సహించిన పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు దేవాలయం పరిసర ప్రాంతాల్లో ఎక్కడ విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు.అలాగే ఆలయ పిఠాధిపతులు, ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులు ప్రశాంతంగా పూజలు నిర్వహించుకొని వెళ్లిపోవాలని భక్తులను ప్రత్యేకంగా కోరారు.



# చంద్రబాబు బయటికి రావాలని 101 టెంకాయలు కొట్టిన మాజీ ఎమ్మెల్యే బివి



గోనెగండ్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గోనెగండ్ల గ్రామంలో దశమి మెత్సవం సందర్భంగా శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామీ వారిని మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బివి జయ నాగేశ్వర రెడ్డి దర్శించి నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలాగా బయటికి రావాలని కోరుకుంటూ శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జనసేన నాయకులు, కార్యకర్తలు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి 101 టెంకాయలు కొట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తుందని అడ్డగోలు అరెస్టులు, దౌర్జన్యాలు, దాడులతో రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని వైసీపీ వాళ్ళు ఎన్ని కుట్రలు పన్నిన కూడా రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే జగన్ రెడ్డికి ఓటుతో బుద్ధిచెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్, ఎన్వీ రామాంజనేయులు, సర్పంచ్ హైమావతి, తిరుపతయ్య నాయుడు, పూజారి చంద్రశేఖర్,రమేష్ నాయుడు, కొత్తింటి ఫక్రుద్దీన్, పోలకల్ వెంకటేశ్వర్లు, జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై దాడులు

- పెండ్లి మామ్ తండాలో ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాటు సారా స్థావరాలపై దాడులు



పత్తికొండ, అక్టోబర్ 05, (మనం న్యూస్) : కర్నూలు జిల్లాఎస్పీ జి కష్ణ కాంత్ ఆదేశాల మేర కు,పత్తికొండ డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గురువారం పత్తికొండ అర్బన్ సీఐ, మురళీ మోహన్, పత్తికొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, పత్తికొండ, ఎస్.ఐ గోపాల్, వెంకటేశ్వర్లు, తుగ్గలి, మద్దికెర, జోన్నగిరి ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది అందరూ కలిసి పీఎం తండా నందు నాటు సారా స్థావరాలపై కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా దాదాపు 1000 లీటర్ల నాటు సారాయి ద్వంసం చేసి మరి యు 40 లీటర్ల సారాయి, రికార్డులు లేని ఏడు వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సిఐ మురళి మోహన్ తెలిపారు

## చంద్రబాబును జైల్లో ఉంచితే.. న్యాయదేవతకు సంకెళ్లు వేసినట్లే

- ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ



హోళగుంద, అక్టోబర్ 05, (మనం న్యూస్) : టీడీపీ అధినేత మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి జైలులో ఉంచిన కారణంగా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ ప్రముఖ పేరు గాంచిన ఎల్లార్తి షాషావలి షేక్షావలి దర్గాలో అధినేత చంద్రబాబు నాయుడు త్వరగా అక్రమ కేసుల నుండి విడుదల కావాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం టీడీపీ కర్నూల్ జిల్లా అధికార ప్రతినిధి, ఆలూరు సర్పంచ్ భర్త బెంగుళూరు కిషోర్,కోట్ల సుజాతమ్మ చేతులు మీదుగా 200 మంది అనాధలకు బెడ్ సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, యువనాయకులు కోట్ల అభిమానులు, నారా, నందమూరి అభిమానులు మరియు ఐటీడీపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిన్నహుల్తి గ్రామంలో రైతులకు రాయితీతో పప్పు శనగలు పంపిణీ



పత్తికొండ అక్టోబర్ 05, (మనం న్యూస్) : మండల పరిధిలోని చిన్న హుల్తి గ్రామంలో రైతులకు 40 శాతం రాయితీతో పప్పు సెనగలు మండల వ్యవసాయ అధికారి వెంకటరా ముడు ఆదేశాల మేరకు గురువారం చిన్న హుల్తి గ్రామంలో సర్పంచ్ కేశవరెడ్డి సమక్షం లో రైతులకు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ కేశవరెడ్డి మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్ర భుత్వం 40శాతం రాయితీతో పప్పు శనగ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు చేసుకున్న వారికి పప్పు శనగ పంపిణీ కార్యక్రమం చేపట్ట డం జరుగుతుందని అయన అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రియాజ్ భాష విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ హసీనా ఎంపీఈఓ ప్రియాంక ఆర్‌బికే వాలంటీర్ వీరాంజి గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

## జగనన్న ఇళ్ళ కాలనీ లేఅవుట్‌ను పరిశీలించిన కలెక్టర్

- కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ఈ నెల 2 వ వారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయిన జగనన్న ఇళ్ళ కాలనీలను వర్చువల్‌గా ప్రారంభించనున్న నేపథ్యంలో ఓర్వకల్లు జగనన్న ఇళ్ళ కాలనీని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి.సృజన పరిశీలించారు. ఇంటింటికీ విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే సోక్ పిట్‌లను నిర్మించాలని సూచించారు. ఆర్చ్‌కు రంగులు వేయాలని, కాలనీని అందంగా తీర్చి దిద్దాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, ఎస్పీడిసీఎల్ ఎస్ ఈ ఉమాపతి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, ఓర్వకల్ ఎంపిడిఓ శివనాగ ప్రసాద్, ఓర్వకల్లు తహసీల్దార్ శివప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, వార్డు మెంబర్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 3వ దశలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను వేగవంతం చేయండి

• జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్





నంద్యాల, అక్టోబర్ 05,(మనం న్యూస్) : మూడవ విడతలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సీసీఎల్ఏ కార్యాలయం నుంచి భూ పరిపాలన శాఖ కమిషనర్ సాయి ప్రసాద్ మూడవ దశ రీ సర్వే పనుల ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మూడవ దశ రీ సర్వే పనుల ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని సూచించారు. మూడో విడతలో 150 గ్రామాల్లో చేపట్టిన రీ సర్వే పనుల ప్రగతి పై పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టోరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఓ, తాసిల్దారు, ఆర్డిఓ, జెసి లాగిన్‌లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు. రెండవ దశలో 73 గ్రామాల్లో చేపట్టిన రీ సర్వేలో స్టోన్ ప్లాంటేషన్ పూర్తయిందని జెసి వివరించారు. 338 గ్రామాల్లో భూముల క్రమబద్ధీకరణకు వీఆర్వో, తాసిల్దార్, జెసి లాగిన్‌లో ఉన్న సర్వీసులు క్లియర్ అయ్యాయని జెసి వివరించారు. 2003 సంవత్సరం మునుపు అసైన్డ్ భూములకు పట్టాలిచ్చిన రైతులు క్రయవిక్రయాలు జరుపుకునేందుకు ప్రభుత్వం అంగీకరించిందని కలెక్టర్ తెలిపారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడా పరికరాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్

• మనజిర్ జిలాని సమూన్



నంద్యాల, అక్టోబర్ 05, (మనం న్యూస్) : నంద్యాల జిల్లాలో త్వరలో ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల పరికరాల నమూనాలను జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలు పరిశీలించారు. గురువారం కలెక్టరేట్ చాంబర్లో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, కబడ్డీ, కోకో క్రీడలకు సంబంధించిన పరికరాలను పరిశీలించారు. త్వరలో ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలకు సంబంధించిన క్రీడా పరికారాలను జిల్లాలోని 410 గ్రామ సచివాలయాలకు, 106 వార్డు సచివాలయాలకు పంపిణీ చేయాలని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకుడు రాజును కలెక్టర్ ఆదేశించారు.

## తోవి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



కౌతాళం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : కౌతాళం మండల పరిధిలోని తోవి గ్రామ సచివాలయ పరిదిలో (మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు) '' జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ డే ( 4వ రోజు) '' కార్యక్రమంను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటరీ క్లస్టర్ వైజ్‌గా రోగులను పరీక్షించి రోగులకు తగిన మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుబ్బ రాజు, తహశీల్దారు రామేశ్వర్ రెడ్డి, డాక్టర్స్ బాల మురళీ కృష్ణ, ఇమ్మని యేల్, రామ శిరీష, వెంకటేశ్వర్లు, మనోజ్ కుమార్, ఐసిడీస్ సూపర్ వైజర్ కాత్యాయిని, పంచాయతి సెక్రటరీ యోగేశ్వర్ రెడ్డి, తోవి మాజీ సర్పంచ్ నరసప్ప, ఆంజనయ్య, సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్స్,గ్రామ ప్రజలు ఫాల్గొనడం జరిగినది.

## నేడు ఎంపీడీవో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం - స్పందన

• జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, అక్టోబర్ 05, (మనం న్యూస్): వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమంలో భాగంగా ఈనెల 06వ తేదీ ఉయ్యాలవాడ మండల కేంద్రంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉయ్యాలవాడ ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం – స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## 2023 వైఎస్ఆర్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నంద్యాల, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ప్రజాసేవలో రాణిస్తున్న ప్రఖ్యాత ఎన్జీవో సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ అవార్డుల ప్రదానం కొరకు దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరంలో వైఎస్ఆర్ అవార్డ్స్ కొరకు ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, మహిళలు, వద్ధులు మరియు పిల్లల అభ్యున్నతికి 10 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ కాలం పాటు ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్న ప్రఖ్యాత ఎన్జీవో సంస్థలు ఈనెల 10వ తేదీలోగా సంబంధిత మండల తాసిల్దారుల కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని డిఆర్ఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్

• బి .శిల్పారెడ్డి, గుర్నాథ్ రెడ్డి



కౌతాళం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : కౌతాళం మండల పరిధిలోని బాపురంలో గత మూడు రోజుల నుంచి డ్రైనేజ్ కాలువల పూడికతీత, దళిత కాలనీలో విద్యుత్ లైన్ల పై ఏర్పడ్డ ముళ్ళకంపలు తొలగించడం జరిగింది అని సర్పంచ్ బి. శిల్పా రెడ్డి, గుర్నాథ్ రెడ్డి అన్నారు. గ్రామ అభివద్ధి కై నిరంతరం కషి చేస్తూ ఉంటామని, ఎమ్మెల్యే ఆశీస్సులతో త్వరలోనే గ్రామంలో, సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాట్లు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దేవరెడ్డి, పామరెడ్డి, ఎంపిటిసి భర్త జైపాల్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అక్కమ్మ తోట రామకృష్ణ

• బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అక్కమ్మ తోట రామకృష్ణ



కౌతాళం, అక్టోబర్ 05, ( మనం న్యూస్ ) : బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు ఈరోజు బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అక్కమ్మ తోట రామకృష్ణని జిల్లా పార్టీ నియమించడం జరిగింది. అక్కమ్మ తోట రామకష్ణ మాట్లాడుతూ ఈరోజు బిజెపి రాష్ట్రఅధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ నన్ను కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తు ఉన్నానని అదేవిధంగా నన్ను నమ్మి నా సేవలను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించడం చాలా సంతోషకరమని నాకిచ్చిన ఈ బాధ్యతని నేను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు.అదేవిధంగా నేను కౌతాళం మండలంలో ఒక సాధారణ కార్యకర్త నుండి మండల అధ్యక్షునిగా మరియు ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఓబీసీ జిల్లా అధ్యక్షునిగా,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షునిగా,జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జిగా ఇప్పటివరకు బిజెపి పార్టీలోని పని చేశానని ఈరోజు భారతీయ జనతా పార్టీ నన్ను నా సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు మరియు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నేను వెళ్లడం చాలా సంతోషంగా ఉందని నేను పార్టీలో ఈ స్థాయికి వెళ్లడానికి ఎన్నో ఒడిదుడుకులను భరించానని మరియుదాదాపుగా12 సంవత్సరాలు బిజెపి పార్టీలో పని చేశానని బిజెపి పార్టీని మండల స్థాయి నుండి జిల్లాస్థాయి వరకు తీసుకొని వెళ్లడానికి ఎంతోమంది కార్యకర్తలు పార్టీ కోసం పనిచేశారని అహర్నిశలు పార్టీ కోసం కష్టపడ్డారని తెలిపారు అదేవిధంగా కార్యకర్తలు ఎవరు కూడా ఆధర్య పడవద్దని మీకోసం రాష్ట్ర పార్టీ మరియు జిల్లా పార్టీ మీకు ఏ కష్టం వచ్చినా సరే మేము అండగా ఉంటామని అన్నారు అదేవిధంగా గ్రామ గ్రామాలలో బిజెపి పార్టీ జెండా ఎగరవేసి జిల్లా, రాష్ట్రస్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కమ్మ తోట రామకష్ణ తెలిపారు.

## జగనన్న కాలనీని సుందరంగా తీర్చిదిద్దండి



ఓర్వకల్లు అక్టోబర్ 05, (మనం న్యూస్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన జగనన్న కాలనీలను వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రం ఓర్వకల్లులోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఏర్పాట్లు, అభివద్ధి పనులను గురువారం జిల్లా కలెక్టర్ సజన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత సమయంలోపు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి జగనన్న కాలనీని సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. జగనన్న కాలనీలో ఇంటింటికి విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే సోక్ పిట్లను నిర్మించాలని, ఆర్చ్ కి రంగులు వేయాలని, పైలాన్ ఆవిష్కరణ తదితర పనులను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ పిడి సిద్ధలింగమూర్తి, ఈఈ నాగరాజు, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, తహసిల్దార్ శివప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో శివనాగ ప్రసాద్, జడ్పిటిసి రంగనాథ్ గౌడ్, శంకర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చేపట్టిన 3వ దశ రీసర్వే పనులను వేగవంతం చేయండి



కర్నూలు, అక్టోబర్, 05, (మనం న్యూస్) : మూడవ విడతలో చేపట్టిన గ్రామాల్లో రీ సర్వే పనులను పకడ్బందీగా త్వరితగతిన పూర్తి చేయాలని భూపరిపాలన ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా భూపరిపాలన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలో మూడవ దశ రీసర్వే పనుల ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని సూచించారు. మూడో విడతలో గ్రామాల్లో చేపట్టిన రీసర్వే పనుల ప్రగతి పై పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ట్రుతింగ్, వెక్టోరైజేషన్, విలేజ్ సెక్రటరీ, విఆర్ఓ, తాసిల్దారు, ఆర్డిఓ, జెసి లాగిన్‌లలో డేటా ఎంట్రీ పక్కాగా జరగాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డా.జి.సజన, డిఆర్ఓ మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టుపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తా

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. బీజేపీ అధ్యక్షురాలిగా ఉన్న తన అక్క పురందేశ్వరితో టచ్‌లో ఉన్నామని బాలకష్ణ వెల్లడించారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ అంశంపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తానని తెలిపారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయని ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం మొదలుపెట్టారని బాలకష్ణ తెలిపారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ఏపీలో జరిగిన పరిణామాలు, చంద్రబాబు హయాంలో చేసిన తెలంగాణ అభివృద్ధి కలిసి వస్తుందని వెల్లడించారు. చంద్రబాబు నిజాయితీ గురించి ప్రతిఒక్కరికీ తెలిసున్నారు. రాజకీయ కక్షతోనే ఆయనపై అబద్ధపు కేసులు పెట్టారని బాలకృష్ణ మండిపడ్డారు. చంద్రబాబును రిమాండ్‌లోకి తీసుకున్న అనంతరం సెక్షన్‌లు చెబుతున్నారని బాలకష్ణ ఎద్దేవా చేశారు. చంద్రబాబు అరెస్ట్ ను ప్రతిఒక్కరూ ఖండిస్తున్నారని వెల్లడించారు. కానీ, తెలంగాణలో 3 రోజుల నుంచి చంద్రాబాబు అరె స్టను ఖండిస్తున్నారని.. కేవలం ఓట్ల కోసమే ఇక్కడ ఎన్టీఆర్ జపం చేస్తున్నారంటూ బాలకష్ణ ఆరోపించారు. తెలంగాణలో టీడీపీ ఇంత కాలం అజ్ఞాతంలో ఉందని.. ఇకపై టీటీడీపీలో మళ్లీ చైతన్యం వస్తోం దని పేర్కొన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం కాకుండా తెలుగు వారి గౌరవం కోసం పని చేద్దామంటూ బాలకష్ణ పిలుపునిచ్చారు. తమ పార్టీ కేసులు, అరెస్ట్ లకు భయపడదని, తమకు న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందని బాలకష్ణ వెల్లడించారు. అక్రమ అరెస్ట్ లపై ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని పేర్కొన్నారు. ఐటీ ఉద్యో గులు హైదరాబాద్‌లో ఉద్రిక్తత సష్టిస్తున్నారని.. అనడం సరి కాదన్న ఆయన.. తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోరాడాలని నిర్ణయిం చుకున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ జెండా రెపరెపలాడుతుందని బాలకష్ణ తెలిపారు. తెలంగాణలో అంతా మసి పూసి మారేడుకాయ చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. తెలంగాణలో టీడీపీపునర్వైభవానికిప్రతిక్షణం పోరాడతామని బాలకష్ణ వెల్ల డించారు. పొత్తుల గురించి బాబు నిర్ణయిస్తారని తెలిపారు. తెలంగాణలో టీడీపీ లేదనేవారికి తామేంటో చూపిస్తామని హెచ్చరించారు.

## 15 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

అమరావతి, అక్టోబర్ 05, (మనం న్యూస్): తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15 నుంచి 23 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి ప్రతి మూడు సంవత్సరాల ఒకసారి చాంద్రమాసం ప్రకారం అధిక మాసం వస్తుంది ఇలాంటి సందర్భాల్లో శ్రీవారికి నవరాత్రి బ్రమ్మెత్సవాలను ఆలయ అధికారులు నిర్వహిస్తారు.. ఈనెల 24 న దసరా సందర్భంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.. ఇక ఈ నెల 19న గరుడ వాహనం, 20న పుష్పకవిమానం, 22న స్వర్ణరథం, 23న చక్రస్నానం జరుగనున్నాయి. ఉదయం వాహనసేవ 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి వాహనసేవ 7 నుంచి 9 గంటల వరకు జరుగుతుంది. గరుడ వాహనసేవ రాత్రి 7 నుంచి 12 గంటల వరకు జరుగుతుంది.

ఈ బ్రహ్మోత్సవాల్లో స్వామివారు ఏ రోజు ఏ వాహనం మీద దర్శనం ఇస్తారంటే

ఈ నెల 14న అంకురార్పణం,

. 15న ఉదయం బంగారు తిరుచ్చి ఉత్సవం, రాత్రి పెద్దశేష వాహనం,

. 16న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం,

. 17న ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపు పందిరి వాహనం,

. 18న ఉదయం కల్పవక్ష వాహనం, రాత్రి సర్వభూపాల వాహనం,

. 19న ఉదయం మోహినీ అవతారం, రాత్రి గరుడ వాహనం,

. 20న ఉదయం హనుమంత వాహనం, సాయంత్రం పుష్పకవిమానం, రాత్రి గజ వాహనం,

. 21న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం,

. 22న ఉదయం స్వర్ణ రథం, రాత్రి అశ్వవాహనం సేవ నిర్వహిస్తారు.

.23న శ్రీవారి బ్రమ్మెత్సవాల్లో చివరిదైన 9వ రోజు ఉదయం చక్రస్నానం వేడుకగా జరుగుతుంది..

ఇకపోతే దసరా సందర్భంగా భక్తులు శ్రీవారి దర్శనానికి వేలాదిగా తరలి వస్తున్నారు..ఈ మేరకు భక్తుల రద్దీ కొనసాగుతోంది. 18 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 15 గంటలు, ప్రత్యేక దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. మంగళవారం శ్రీవారిని 79,365 మంది భక్తులు దర్శించుకున్నారు.

## పంట నమోదుకు మరియు ఈకేవైసి 8 వరకు పొడిగింపు




బేతంచెర్ల, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ఈ ఖరీఫ్ సీజన్లో వేసిన పంటలను పంట నమోదు చేసుకోవడానికి అక్టోబర్ 8 వరకు పొడిగిపు పంట నమోదు ఈకేవైసి చేసుకోని రైతులు వెంటనే మీ రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ సహాయకులును సంప్రదించి వెంటనే పంట నమోదు చేపిచుకోవలని నందిగామండల వ్యవసాయ అధికారి కిరణ్ కూమర్ తేలిపారు. మండలంలో ఈ ఖరీఫ్ సీజన్లో ఇప్పటివరకు 31800 ఏకరలు పంట నమోదు చేయడం జరిగినది.పంట నమోదు చేసుకున్న రైతులు ఈకేవైసి కూడా మీ రైతు భరోసా కేంద్రంలో లేదా మీ వాల్టర్ దగ్గర ఈకేవైసి వెంటనే చేసుకోవాలనితెలిపారు.

## చలో విజయవాడకు తరలిరండి

దేవనకొండ, అక్టోబర్ 05, (మనం న్యూస్) : రవాణా రంగ కార్మికుల హక్కులను, ప్రయోజనాలను కాపాడాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 6 తేదీన చేపట్టే 'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్ కోరారు. బుధవారం దేవనకొండలో ఆటో కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అసంఘటిత కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, టిడబ్ల్యు యాక్ట్ ప్రయోజనాల చట్ట పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఆటో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆటో కార్మికులు రంగయ్య, బ్రహ్మయ్య, నరేష్, రంగన్న, తిప్పన్న, గోపాల్ పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో థర్మాకోల్‌తో అయోధ్య శ్రీరామ మందిరం నమూనా



మంత్రాలయం, అక్టోబర్ 05, (మనం న్యూస్) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో కర్ణాటక రాష్ట్రం తుంకూరు చెందిన భక్తులు తర్మాకోల్‌తో అ యోద్య రామ మందిరం నమూనాను చిత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయోధ్యలో నిర్మాణం ఎలా ఉందో అలాగే శ్రీమతంలో కూడా నమూనాన్ని ఏర్పాటు చేయడంతో భక్తులు ఆ రామ మందిరాన్ని చూసేందుకు ఆసక్తి చూపారు.

## అనాథ పిల్లలకు బాసటగా నిలిచిన సురేందర్ రెడ్డి



దేవనకొండ అక్టోబర్ 05 (మనం న్యూస్) : బాపురం గ్రామం నందు నివాసముంటున్న మంజునాథ్ ,శారదమ్మలకు ఇద్దరు పిల్లలు ఉన్నారు .దురదష్టంతో వాళ్ళ నాన్న పది సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది. అప్పటినుండి కూలీలు పనిచేసుకుంటూ ఇద్దరు పిల్లలను అనగా గణేష్ ,పూజలను ప్రభుత్వ పాఠశాల నందు చదివిస్తూ వస్తున్నది .ఆమె 10 రోజుల క్రితం ఉన్నట్టుండిగా బ్రెయిన్ స్ట్రోక్ తో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. తల్లి మరియు తండ్రి మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా అయిపోయినారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకులు, అబ్జర్వర్, కర్నూలు జిల్లా జె సి యస్ కోర్డినేటర్ తెర్నకల్ సురేంద్రరెడ్డి సహాయం చేయాలన్న సంకల్పంతో పూజ గణేష్ లకు పెద్ద మనసుతో 10,000 వేల రూపాయలు వాళ్ల ఇంటికి వచ్చి అందజేయడం జరిగింది. అదే విధంగా అమ్మాయి పూజ కు ఐసిడిఎస్ ద్వారా కస్తూరిబాఇగాంధీ రెసిడెన్సియల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ వరకు చదువు కోవచ్చు. అబ్బాయి గణేష్ కు ప్రైవేట్ ఫౌండేషన్ ద్వారా చదువుకోవడానికి ఏర్పాటు చేయడం జరిగింది. గణేష్, పూజ పెద్ద నాన్న గ్రామ ప్రజలు వారం తరువాత పంపిస్తామని తెలియజేసారు. ఈ విధంగా పెద్ద మనసుతో సహాయం చేసినందుకు పూజ గణేష్లతోపాటు వాళ్ళ పెద్దనాన్న గ్రామ పెద్దలు తెర్నకల్ సురేంద్రరెడ్డికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో శేషాద్రి రెడ్డి, వాల్మీకి రాఘవేంద్ర,కురువ వీరన్న, పులి నరేష్, రామనాయుడు, పద్మనాభం, అశోక్ కుమార్ రెడ్డి, బంధువులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ స్టేడియంలో నేటి నుంచి ప్రపంచకప్ క్రికెట్ మ్యాచ్‌లు

## సుమారు 1000 మందితో కట్టుదిట్టమైన భద్రత

హైదరాబాద్, అక్టోబర్ 5 (మనం న్యూస్): హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో శుక్రవారం నుంచి ప్రపంచకప్ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు.. సుమారు 1000 మందితో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్టేడియానికి వచ్చే ప్రేక్షకులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వివరించారు. ఉప్పల్ స్టేడియంలో రెండు వార్మప్ మ్యాచ్ లను బీసీసీఐ , హెచ్‌సీఐ సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఈసారి ప్రధాన మ్యాచ్‌లు జరగనున్నాయని.. అందుకు స్టేడియంలోకి వచ్చే ఎంట్రీ గేటు నుంచి వెళ్లే ఎగ్జిట్ గేటు వరకు అన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పారు. అలాగే ప్రేక్షకుల పార్కింగ్ వేదికలపై నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ విషయాలపై వారం రోజుల క్రితం బీసీసీఐ ప్రతినిధులు, హెచ్‌సీఐ అధికారులతో చర్చలు జరిపినట్లు వివరించారు. అంతకు ముందు నిర్వహించిన ఐపీఎల్ మ్యాచ్‌లు సక్సెస్‌గా నిర్వహించిన అనుభవంతో అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయడం జరిగిందని సీపీ చౌహాన్ అన్నారు. ఆటగాళ్లు, ప్రేక్షుకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని.. నిర్వహణ ఏవైనా లోపాలు ఉంటే వాటిని అధిగమించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ స్టేడియంలో 40 వేల మంది ప్రేక్షకులు కూర్చునే సిట్టింగ్ సామర్థ్యం ఉందని వివరించారు. ప్రేక్షకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :ప్రతి మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కాబోతుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రేక్షుకులు స్టేడియానికి వస్తారు. అధికారంగా గేట్లను 12 గంటలకే తెరుస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ప్రేక్షకు లు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ముఖ్యంగా.. ఆ సమయంలో పటిష్ఠ భద్రత ఉంటుంది.

పార్కింగ్ విషయంలో స్పష్టంగా ప్రతి ఒక్కరికీ సూచనలు, డైరెక్షన్‌లు ఇస్తాం.

ఒక వ్యక్తి స్టేడియంలోకి ఎంట్రీ గేటు నుంచి వెళ్లిన తర్వాత నేరుగా తన స్టాండ్ ఏదైతే ఉందో అక్కడి వెళ్లాలి.

ప్రేక్షకులు, పిచ్, ఆటగాళ్ల భద్రతను దష్టిలో ఉంచుకొని అనవసర వస్తువులు స్టేడియం లోపలికి తీసుకొని వెళ్లకూడదు.

కెమెరా, పండ్లు, అగ్గిపెట్టెలు, వాటర్ బాటిల్స్ వంటి అనవసర వస్తువులు స్టేడియంలోకి తీసుకువెళ్లకూడదు. అలాంటి వారిని లోపలికి అనుమతించరు.

అందరినీ భద్రతా సిబ్బంది నిశితంగా పరిశీలించిన తర్వాతే లోపలికి పంపిస్తారు.

స్టేడియంలో ఆట ముగిసిన తర్వాత ఎవరు గెలిచినా.. ఓడినా సంమయనం పాటించాలి.. గొడవ పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలుంటాయి.

స్టేడియం చుట్టూ, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది.

కంట్రోల్ రూం ద్వారా ప్రతి ఒక్కరి కదలికపై పటిష్ఠ నిఘా ఉంటుంది.

మ్యాచ్ ముగిసిన అనంతరం బయటకు వెళ్లేటప్పుడు హడావుడి చేయడం, నెట్టుకోవడం వంటివి చేయకూడదు.

ప్రేక్షకులు ఏ గేటు నుంచి వచ్చారో ఆ గేటు నుంచే మళ్లీ బయటకు వెళ్లాలి.

గేట్లు, గోడలు దూకడం వంటివి చేయకూడదు.. పోలీసుల నిఘా ప్రతిక్షణం ఉంటుంది.

అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, మహిళలను వేధించే వారి కోసం షీ టీంలు, క్రైమ్ టీంలు నిరంతరం సివిల్, యూనిఫాం డ్రెస్సెస్‌లో గస్తీ కాస్తూ ఉంటారు.

# ఇంగ్లాండ్‌పై ఘన విజయం సాధించిన న్యూజిలాండ్

వన్డే ప్రపంచక్ కప్ 2023కి అదిరిపోయే ఆరంభం న్యూజిలాండ్ జట్టుకు లభించింది. న్యూజిలాండ్ బ్యాటర్లు డెవాన్ కాన్వే (121 బంతుల్లో 152 నాటౌట్), రచిన్ రవీంద్ర (96 బంతుల్లో 123 నాటౌట్) అజేయమైన శతకాలతో రెచ్చిపోవడంతో ఇంగ్లాండ్ టీమ్ ఘోర పరాజయం పాలైంది. ఈ క్రమంలో కివీస్ టీమ్ ప్రపంచకప్లో తొలి విజయం నమోదు చేసుకుంది. ఈ మ్యాచ్లో డెవాన్ కాన్వే, రచిన్ రవీం ద్ర జోడి రెండో వికెట్కు 273 పరుగుల అజేయ మైన భాగ స్వామ్యాన్ని నెలకొల్పింది. తద్వారా 2019 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఎదురైన ఓటమికి కివీస్ జట్టు ప్రతీ కారం తీర్చు కుంది. ఇక, 283 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు సెకండ్ ఓవర్లోనే గట్టి షాక్ తగిలింది. మంచి ఫామ్లో ఉన్న యంగ్ ప్లేయర్ విల్ యంగ్ను సామ్ కర్రాన్ డకౌట్గా పెవిలియన్కు పంపించాడు. దీంతో 10 పరుగులకే కివీస్ తొలి వికెట్ కోల్పోయింది. ఇక ఆ తరువాత వన్డౌన్లో బ్యాటింగ్‌కు వచ్చిన 22 ఏళ్ల రచిన్ రవీంద్ర ఇంగ్లీష్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమం లో కేవలం 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత డెవాన్ కాన్వే సైతం 36 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకు న్నాడు. ఈ ఇద్దరు ఇంగ్లాండ్ బౌలర్లను ఓ ఆట ఆడుకు న్నారు. వీరిద్దరి హాఫ్ సెంచరీల తర్వాత బ్యాటింగ్‌లో మరిం త వేగం పెంచి.. పోటాపోటీగా బౌండరీలు కొట్టారు. టీ20 తరహాలోనే బ్యాటింగ్ చేయడంతో.. కాన్వే 83 బంతు ల్లో, రచిన్ రవీంద్ర 82 బంతుల్లో శతకాలు బాదేశారు. సెంచరీ తరువాత కాన్వే మరింత వేగంగా ఆడాడంతో 119 బంతు ల్లోనే 150 పరుగుల మార్క్‌ను అందుకున్నాడు. దీంతో ఈ ఇద్దరి భాగస్వామ్యం 273 పరుగులు నెలకొల్పడంతో ఈ మ్యాచ్ 36.2 ఓవర్లలోనే ముగిసింది.




## టీమిండియా తరహా ప్రయోగం: న్యూజిలాండ్ మాస్టర్ స్ట్రోక్

అహ్మదాబాద్: ఎప్పుడెప్పుడా అంటూ ఎదురు చూస్తోన్న ఐసీసీ ప్రపంచకప్ 2023 టోర్నమెంట్ మొదలైంది. అసలు సిసలు మ్యాచ్లు ఆరంభం అయ్యాయి. ఫైనల్ కూడా కలుపుకొంటే మొత్తం 48 మ్యాచ్లు ప్రేక్షకులను ఉర్రూతలూగించనున్నాయి. నవంబర్ 12వ తేదీన భారత్- నెదర్లాండ్స్ మధ్య జరిగే మ్యాచ్తో లీగ్ దశ ముగుస్తుంది. అదే నెల 15, 16 తేదీల్లో సెమీ ఫైనల్స్ ఉంటాయి. 19న ఫైనల్. గుజరాత్ అహ్మదాబాద్లోని నరేంద్ర మోదీ స్టేడియంలో తొలి మ్యాచ్లో ఇంగ్లాండ్- న్యూజిలాండ్ తలపడుతున్నాయి. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్.. నిర్ణీత 50 ఓవర్లల్లో తొమ్మిది వికెట్ల నష్టానికి 282 పరుగులు చేసింది. బ్యాటర్లు సమష్టిగా రాణించారు. న్యూజిలాండ్ ముందు భారీ స్కోర్ పెట్టారు. జానీ బెయిర్‌స్టో- 33, జో రూట్- 77, కెప్టెన్ జోస్ బట్లర్- 43 పరుగులు చేశారు. డేవిడ్ మలన్- 14, హ్యారీ బ్రూక్- 25, లియామ్ లివింగ్స్టోన్- 20, మొయిన్ అలీ- 11, సామ్ కుర్రన్- 14, క్రిస్ వోక్స్- 11, ఆదిల్ రషీద్- 15, మార్క్ వుడ్- 13 పరుగులు చేశారు. న్యూజిలాండ్ బౌలింగ్ డిపార్ట్మెంట్ ఫర్వాలేదనిపించుకుంది. జేమ్స్ నీషమ్ తప్ప బౌలర్లందరూ వికెట్లు పడగొట్టిన వారే. 283 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బ్లాక్ క్యాప్స్ దుమ్ము లేపుతున్నారు. ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడుతున్నారు. జట్టు స్కోరు 10 పరుగుల వద్ద ఉన్నప్పుడు విల్ యంగ్ అవుట్ అయ్యాడు. అతనిది గోల్డెన్ డక్. ఎదుర్కొన్న తొలి బంతికే పెవిలియన్ దారి పట్టాడు. అతని స్థానంలో ఫస్ట్ డౌన్గా రచిన్ రవీంద్ర క్రీజ్లోకి వచ్చాడు.

మనం సినిమా manamcinema




## ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ మూవీ స్టార్ట్ అయ్యేది అప్పుడే!

గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అయితే టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం లో దేవర చిత్రం ను చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రంను రెండు పార్ట్ లుగా తెరకెక్కిస్తున్నారు మేకర్స్. మొదటి పార్ట్ వచ్చే ఏడాది ఏప్రిల్ 5న వరల్ వైడ్‌గా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది. అయితే ఇదే నెల అయిన ఏప్రిల్ లో ప్రశాంత్ నీల్ తో సినిమా షురూ కానుంది. కేజీఎఫ్ సిరీస్ చిత్రాలతో విపరీతమైన క్రేజ్‌ను సంపాదించుకున్న డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్‌తో సినిమాను అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంను ఏప్రిల్ 2024లో స్టార్ట్ చేయనున్నట్లు తాజాగా ప్రొడక్షన్స్ హౌస్ వెల్లడించింది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.



## కంచె బ్యూటీ కంచె దాటినా పట్టించుకోరే..

కంచె సినిమాతో తెలుగు తెలుగు పరిచయం అయిన బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. ఈ సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈ భామ కుర్రకారు మనసుల్లో సీతగా మిగిలిపోయింది. ఈ సినిమా చూసిన తర్వాత టాలీవుడ్ ఈ భామ ఇండస్ట్రీని ఏలేస్తుంది అని అనుకున్నారు. కానీ, అనుకున్నది ఒకటి అయింది ఒకటి అన్న చందానా.. ప్రగ్యా కంచె తర్వాత అలాంటి హిట్ ను మాత్రం అందుకోలేకపోయింది. ఒకటి కాదు రెండు కాదు దాదాపు నాలుగైదు సినిమాల వరకు కూడా ఈ భామ హిట్ కాదు కదా కనీసం మంచి హీరోయిన్ ఛాన్స్ కూడా అందిపుచ్చుకోలేకపోయింది. ఇక ఎట్టకేలకు చాలా ఏళ్ల తర్వాత నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ సినిమాతో ప్రగ్యా మరో విజయాన్ని అందుకుంది. సరే ఈ సినిమా తర్వాత అయినా ప్రగ్యాకు అవకాశాలు వదలకుండా వస్తాయని అనుకున్నారు. కానీ ఇది కూడా రాంగ్ అయ్యింది. సినిమా వచ్చి దాదాపు రెండేళ్లు దాటుతుంది ఇప్పటివరకు ఈ భామ మరో సినిమాలో కనిపించింది లేదు. ఇక సినిమాలో కనిపించకపోయినా సోషల్ మీడియాలో ప్రగ్యా చేసే అందాల ఆరబోత అంతాఇంతా కాదు. నిత్యం హాట్ హాట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తూ కుర్రకారును మత్తెక్కిస్తూ ఉంటుంది. తాజాగా ఈ భామ మరోసారి సోషల్ మీడియాను హీటెక్కిచ్చింది. బ్లాక్ కలర్ స్విమ్ సూట్ వేసుకొని దానిపై బ్లాక్ డెనిమ్ జాకెట్ తో అదరగొట్టింది. ముఖ్యంగా థైస్ ఎలివేషన్ వేరే లెవెల్ లో ఉందని అభిమానులు చెప్పుకొస్తున్నారు.

## మరింత హాట్‌గా స్టార్ హీరో రీల్ కూతురు




మరింత హాట్‌గా స్టార్ హీరో రీల్ కూతురు అజిత్ కూతురు అనగానే చాలా మందికి ఆయన సొంతం పిల్లల కంటే కూడా ముందుగా అనిఖా సురేంద్రన్ గుర్తుకు వస్తుంది అనడంలో సందేహం లేదు. అందుకే అనిఖాను అజిత్ రీల్ కూతురు అంటూ చాలా మంది పిలుస్తూ ఉంటారు. చిన్న వయసులోనే ఇండస్ట్రీలో అడుగు పెట్టిన అనిఖా బాల నటిగా పదుల కొద్దీ సినిమాల్లో నటించి మెప్పించింది. అనిఖా పెద్ద అమ్మాయి అయింది. ఇప్పటికే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగుతో పాటు తమిళ్‌లో కూడా హీరోయిన్‌గా ఈ అమ్మడికి ఆఫర్లు దక్కుతున్నాయి. సాధారణంగా బాల నటిగా అమ్మాయిలకు ఆఫర్లు తక్కువ వస్తూ ఉంటాయి. వారు ఒకే సారి అందాల ఆరబోత చేస్తే... స్కిన్ షో చేస్తే విమర్శలు వస్తాయి అనే అభిప్రాయం ఉంది. అనిఖా సురేంద్రన్ విషయంలో అలా ఏం జరగలేదు. మెల్ల మెల్లగా కాకుండా అనిఖా రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూనే ఉంది. తాజాగా మరోసారి కవ్వించే చూపులతో నడుము అందాన్ని చూపిస్తూ అనిఖా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గతంతో పోల్చితే ఈసారి మరింత అందంగా, హాట్‌గా అనిఖా సురేంద్రన్ ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఓ రేంజ్‌లో అందాల విందు చేస్తూ దూసుకు పోతున్న అనిఖా సురేంద్రన్ భవిష్యత్తులో స్టార్ హీరోల సినిమా ల్లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. చిన్న వయసులోనే రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్స్ రేంజ్ లో స్కిన్ షో చేస్తూ దూసుకు పోతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.